

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 25 అక్టోబర్ 2024 14 పేజీలు



# రైతుల గోసను పట్టించుకోని పాలకులు



- ప్రారంభానికే పరిమితమైనా కొనుగోలు కేంద్రాలు
- కుప్పలు తెప్పలుగా ధాన్యపు రాశులు
- ధాన్యం పోసి 20 రోజులైనా తూకమేయని పరిస్థితి

సూర్య కోనరావుపేట

ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి వేలాది రూపాయలు ఖర్చు చేసి పండించిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాల వల్ల నష్టపోయి... మిగిలిన కొద్ది గొప్ప దాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసి రోజులు గడుస్తున్న తూకం వేయని పరిస్థితి... రైతుల ప్రభుత్వమని చెప్పుకునే ప్రభుత్వాలు రైతుల గోస పట్టించుకునే పరిస్థితిలో పాలకులు లేరు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయకపోవడం ఏ ఒక్క అధికారులు స్పందిం చడం లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ధాన్యం తూకవేయడంలో జాప్యం లారీలలో జాప్యం రైస్ మిల్లర్లు జాప్యం జరుగుతుందని అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పడుగాపులు కాస్తున్న పరిస్థితి... రోజులు గడుస్తున్న కొనుగోలు కేంద్రాల్లో వడ్లు రాశులు కుప్పలు పేరుకపోయి ఉన్నాయి. 2లో..

### ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలంటూ
## పోలీస్ కానిస్టేబుళ్ళ భార్యల ఆందోళన

సూర్య సిరిసిల్ల టౌన్

తమ భర్తలచే వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని 17వ బెటాలియన్ పోలీస్ కానిస్టేబుళ్ళ భార్యలు, కుటుంబ సభ్యులు సిరిసిల్లలో ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బెటాలియంలో పనిచేస్తున్న కానిస్టేబుల్‌లను వెట్టిచాకిరి (మిగతా 2లో)




### సింగరేణి కార్మికులకు నేడే దీపావళి
## బోనస్ (పిఎల్ఆర్ఎస్) చెల్లింపు

- బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల
- గత ఏడాది కన్నా ఇది రూ.50 కోట్లు అధికం
- ఒక్కొక్క కార్మికుడికి రూ.93,750/- బోనస్ చెల్లింపు
- ఈ రోజు మధ్యాహ్నం వరకు కార్మికుల ఖాతాల్లో బోనస్ జమ
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటన

సూర్య, సెంటినరీ కాలనీ



దీపావళి బోనస్ గా పిలవబడే పి.ఎల్.ఆర్.ఎస్. (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్‌ను నేడు (శుక్రవారం) సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ 358 కోట్ల రూపాయలను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరాంను ఆదేశించారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం కల్లా దీపావళి బోనస్ ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750 లు అందుకోనున్నారు. దీపావళి బోనస్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు వర్తిస్తుంది. జే.బీ.సీ.సీ.ఐ. విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల (మిగతా 2లో)

### రాజన్న ఆలయ హుండీ
## ఆదాయం రూ 1.46 కోట్లు 2లో..

సూర్య వేములవాడ




# రైతుల గోసను పట్టించుకోని పాలకులు

సూర్య కోనరావుపేట

**కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న పరిస్థితి రైతులు తెచ్చిన ధాన్యం పైన కప్పడానికి సరిపడా టార్పాలిన్లు లేవు. ఇప్పటికీ 70 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉంది. సకాలంలో తూకం వేయకపోవడం రోజుల తరబడి రైతులు నిరీక్షిస్తున్నారు. ఇప్పటికీ అకాల వర్షాలతో పంటలు నష్టపోయిరైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. పోసిన ధాన్యం సకాలంలో కొనుగోలు తూకం వేయకపోవడం ప్రతిరోజు సెంటర్ లో పడి కాపులు కాస్తూ కమ్ముకుంటున్న మబ్బులతో రైతులు దిగులు చెందుతున్నారు.**

## రైతుల కష్టం పాలకులకు పట్టదా!

**-మల్యాల దేవయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు**



ప్రజా పాలన రైతుల ప్రభుత్వం చెప్పుకునే పాలకులు రైతులు పండించిన పంటను ఎందుకు కొనుగోలు చేయడం లేదన్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటికే 70శాతం వరికోతలు పూర్త య్యాయి. రైతులు ధాన్యాన్ని మార్కెట్ లో పోసి రోజులు గడుస్తున్నప్పటికీ కొనుగోలు మాత్రం జరగడం లేదు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులతో నిండిపోయింది. స్థలం లేక ధాన్యం ఎక్కడా పోయాలో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు.వారం రోజుల కింద ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కానీ తూకం వేయడం లేదు. వారం రోజుల నుండి వాతావరణం వర్ష ప్రభావం వలన పోసిన ధాన్యాన్ని దళారులు కొనుగోలు కేంద్రాల నుండే దళారులు క్వింటాలుకు 1850 రూపాయల ధర తో ధాన్యాన్ని విక్రయిస్తున్నారు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి పరిమితం కాకుండా తూకం వేయడం వెంటనే ప్రారంభించాలి.

## ధాన్యం కొనుగోలుకేంద్రాలు ప్రారంభానికి పరిమితమా?

**- తీగల రవీందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభానికి పరిమితం చేశారు. ధాన్యం తూకంవేయడం మరిచారు. రైతులు సుమారు 70 శాతం వరకు పూర్తిగా వరి ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాలల్లో పోశారు. కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే పూర్తిగా ధాన్యంతో నిండిపోయాయని, ఇంకా 30శాతం వరి ధాన్యం తీసుకు వస్తే పోసేందుకు స్థలమే లేదు. దీంతో తెచ్చిన ధాన్యాన్ని మొత్తం తక్కువ రేటుకు రైస్ మిల్లులకు అమ్ముకొని నష్టపోతున్నారు. సెంటర్ లో పోసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు జరగకుండా చూడాలి.

## ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి.

**- కేతిరెడ్డి రవీందర్ రెడ్డి రైతు, నిజామాబాదు**



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనుగోలు సెంటర్ల పోసి 20 రోజులవుతున్నా తూకం వేయకపోవడం వల్ల అకాల వర్షాలకు ధాన్యం రాశులు కొట్టుకుపోయయే ప్రమాదం ఉంది. దీంతో రైతులకు నష్టం వాటిల్లుతుంది. రైతు ప్రభుత్వమని చెప్పుకోవడం తప్ప వారికి మేలు చేసేవిధంగా ప్రభుత్వం తీరులేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని తూకం వేయాలి.

# సింగరేణి కార్మికులకు నేడే దీపావళి బోనస్ (పి ఎల్ ఆర్ ఎస్) చెల్లింపు

*(మొదటి పేజి తరువాయి)*

శ్రమకు ప్రోత్సాహకరంగా ఈ బోనస్ ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంటుంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలిచ్చారు.

**ఈ నెలలో దీపావళి బోనస్ తో కలిపి కార్మికులకు దాదాపు రూ.1250 కోట్ల చెల్లింపులు :-**

కాగా ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద 796 కోట్ల రూపాయలను కంపెనీ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున 1 లక్ష 90 వేల రూపాయలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కొక్క కార్మికునికి 25వేల రూపాయలు చొప్పున మరో 90 కోట్ల రూపాయలను కంపెనీ చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,750లు లభిస్తాయి. మొత్తం మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్ల ను కంపెనీ చెల్లించింది. ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు మూడు లక్షల రూపాయల వరకు అందుకున్నారు. బోనస్ చెల్లింపు పై తగు ఏర్పాటు చేయాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరాం (పర్సనల్ %a% ఫైనాన్స్) విభాగం అధికారులను ఆదేశించారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలని లేదా కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రాజన్న ఆలయ హుండీ ఆదాయం రూ 1.46 కోట్లు

సూర్య వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి హుండీ లెక్కింపును గురువారం ఎస్పీఎఫ్, హెూమ్ గార్డు సిబ్బంది భద్రత మధ్య నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపులో నగదు రూ.1 కోటి 46లక్షల 16 వేల 253 రాగా, బంగారం 211 గ్రాముల 000 మిల్లి గ్రాములు, వెండి 009 కిలోల 900 గ్రాములు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ లెక్కింపులో ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి పాల్గొన్నారు.

### ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలంటూ

# పోలీస్ కానిస్టేబుళ్ళ భార్యల ఆందోళన

*(మొదటి పేజి తరువాయి)*

చేయించుకుంటు న్నారని కుటుంబాలకు దూరం చేస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని బెటాలియన్‌ల భార్యలు, కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సిరిసిల్ల పట్టణంలో 17 బెటాలియన్ కానిస్టేబుళ్ళ భార్యలు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.తమ భర్తల బెటాలియన్ అధికారులు కూలీల కంటే హీనంగా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఉదయం నుండి రాత్రంతా పనిచేసుకొని తిరిగి ఇంటికి కూడా పంపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కానిస్టేబుల్ ఉద్యోగానికి అందులో చేయిస్తున్న పనికి ఎలాంటి సంబంధం లేదని కూలీల కంటే హీనంగా పనిచేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కర్ణాటక,తమిళనాడు తరహాలో ఒకే పోలీసింగ్ విధానం అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు.సిరిసిల్ల డి.ఎస్.పి చంద్రశేఖర్ సంఘటన స్థలానికి వచ్చి ఆందోళనకారులతో మాట్లాడగా వారి ధర్నాను విరమించకపోవడంతో బలవంతంగా వారిని బస్సులో ఎక్కించి 17 బెటాలియన్ కు తరలించారు.

# బైక్ యాక్సిడెంట్ లో తీవ్ర గాయాలు

**- చికిత్స పొందుతూ యువకుడి మృతి**

సూర్యమల్యాల



గత ఐదు రోజుల క్రితం ద్విచక్ర వాహనంతో చెట్టును ఢీకొని తీవ్ర గాయాలైన యువకుడు చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు వివరాల్లోకి వెళ్తే మల్యాల మండలం బల్వంతపూర్ గ్రామానికి చెందిన చిర్ర అభి, గుడి పేటకు చెందిన కుసుమ రాజు అనే ఇద్దరు స్నేహితులు కొడిమ్యాలలో తమ స్నేహితులను కలవడానికి వెళ్లి వస్తున్న సమయంలో దొంగల మరి చెక్ పోస్ట్ సమీపంలో బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. గాయపడిన ఇద్దరు యువకులను మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిర్ర అబి గురువారం ఉదయం మృతి చెందినట్లు తెలిసింది. యువకుడి బల్వంతపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# రైతులు ధాన్యాన్ని విక్రయించేందుకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకూడదు

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

సూర్య తిమ్మాపూర్



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటూ వారికి అన్ని విధాలుగా ప్రయోజనాలు చేకూర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రాధాన్యతలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.తిమ్మాపూర్ మండలంలోని గొల్లపల్లి, నేదునూరు, లక్ష్మీదేవిపల్లి, వచ్చునూరు, రాంహనుమాన్ నగర్, జూగుండ్ల గ్రామాలలో గురువారం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తూ ఇందుకోసం ఆర్థిక భారం ఎంతైనా సరే అని సర్కార్ ధాన్యం సేకరిస్తోందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతులు ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకూడదనే ఉద్దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను విరివిగా ఏర్పాటు చేస్తున్నదన్నారు. వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ప్రభుత్వం ఇప్పటికే వేగవంతం వేగవంతం చేసిందని ఆయన చెప్పారు. ప్రస్తుతం నియోజకవర్గంలో వరి కొనుగోళ్లు చురుగ్గా సాగుతున్నాయని ఆయన చెప్పారు.ఐకేపీ, సింగిల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు సాగుతున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమాల్లో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, డి.శ్రీనివాస్ రావు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పింగళి కృష్ణారెడ్డి, రెడ్డి గాని రాజు, గంగుల లక్ష్మారెడ్డి, ఉప్పులేటి సతీష్, వడ్లకొండ తిరుపతి, బండిపల్లి తిరుపతి, బోయిని అంజయ్య, వేల్పుల యాదవ్, జంగ రామకృష్ణారెడ్డి, మణికంఠ రెడి తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ పై అనర్హత వేటు వేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



అక్రమ లేఅవుట్ల ద్వారా ప్రభుత్వ భూమి అయిన స్మశాన వాటిక, చెరువు శిఖం స్థలాల కబ్జాకుపాల్పడిన కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావుపై చర్యలు చేపట్టి అనర్హత వేటు వేయాలని కోరుతూ 44వ డివిజన్ కార్పొరేటర్ మెండి శ్రీలత-చంద్రశేఖర్ గురువారం జిల్లా కలెక్టర్కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్గా ఉన్న యాదగిరి సునీల్ రావు కార్పొరేషన్ పరిదిలోని రేకుర్తి 18వ డివిజన్లో సర్వే నెం. 65లోని ప్రభుత్వ భూములు అయిన దళితుల స్మశాన వాటిక, చెరువు శిఖం భూముల్లో ఎలాంటి లే-అవుట్ భూమిని అక్రమంగా కబ్జాకు పాల్పడమే కాకుండా గంగాధర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సునీల్ రావు పేరుతో 4 డాక్యుమెంట్లు (5494/2023, 5495/2023, 5496/ 2023, 5497/2023), ఆయన భార్య అపర్ణ పేరుతో 5 డాక్యుమెంట్లు (5498/2023, 5499/2023,5500/2023, 5501/2023, 5502/2023) రిజిష్టర్ చేయించుకున్నారు. ఈ స్థలానికి ఆనుకొని ఉన్న సర్వే నెం. 55లో గతంలో గ్రామ పంచాయితీ నిధులు రూ.15 లక్షలతో దింపుడు కల్లం గద్దె, బోరు బావి,స్నానాల గదులను నిర్మించి అప్పటి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేతుల మీదుగా 2017 జనవరి 13న ప్రారంభించారు. ప్రభుత్వ భూమి అని తెలిసి కూడా భాధ్యత గల మేయర్ పదవిలో ఉండి తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని మున్సిపల్ అధికారుల సహకారంతో ఆ నిర్మాణాలను ఉద్దేశ్యపూర్వకంగా తొలగించారు.ఇలా స్మశాన వాటిక, చెరువు శిఖం కబ్జాకు పాల్పడడమే కాకుండా, 9 వేర్వేరు ప్లాట్లను కొనుగోలు చేసి వాటికి కంపౌండ్ వాల్ ఏర్పాటు చేసి రహదారులను కూడా మింగేశారు. ఇలా అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయడమే కాకుండా, అందులో ప్రభుత్వ భూములైన దళితుల స్మశాన వాటికలో నిర్మాణాలు కూల్చడంతో పాటు చెరువు శిఖం కూడా మింగేసిన మేయర్పై మున్సిపల్ ఆక్ట్ 2019 సెక్షన్ 66(2) ప్రకారం చర్యలు చేపట్టి అనర్హత వేటు వేయాలని వినతిపత్రంలో కోరారు.

# ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం

- ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోండి - పంచాయతీ సెక్రెటరీలకు లాగిన్ ఇవ్వడం జరిగింది
- నగరంతో పాటు సుడా పరిధిలో త్వరితగతిన మాస్టర్ ప్లాన్ ను అందుబాటులోకి తీసుకువస్తాం
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సుడా పరిధిలోని ప్రజలు ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని,ఎల్ఆర్ఎస్ ఉంటేనే నూతన ఇంటి నిర్మాణం కోసం అనుమతి పొందే అవకాశం ఉంటుందని, ఎల్ఆర్ఎస్ కటాఫ్ తేదీ ముగిస్తే మళ్ళీ అవకాశం వచ్చేంత వరకు వేచి చూడాల్సి వస్తుందని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగరంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడారు. 26.08. 2020 తర్వాత వ్యవసాయ భూముల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ చేసుకునే అవకాశం కానీ బిల్డింగ్ పర్మిషన్ కానీ తీసుకునే అవకాశం లేదన్నారు. అప్రూవల్ లేఅవుట్ ప్లాట్ లకే ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సుడా పరిధిలో ఇప్పటివరకు ఇంకా ఇరవై ఒక్క వేల అప్లికేషన్లు పెండింగ్లో ఉన్నాయని, పెండింగ్ అప్లికేషన్ల క్రమబద్ధీకరణ కోసం త్వరితగతిన క్లియర్ చేసుకోవాలని ప్రజలకు సూచించారు.సుడా అప్లికేషన్ లను సవరించడానికి,అనుమతి కోసం, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులకు లాగిన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇక 1997 తరువాత మాస్టర్ ప్లాన్ రూప కల్పన జరుగలేదని మాస్టర్ ప్లాన్ ను నగరంతో పాటు శాతవాహన అర్బన్



డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో త్వరితగతిన అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు.మాస్టర్ ప్లాన్ అమలులోకి వస్తే జోనింగ్ వ్యవస్థ ఏర్పడుతుందని, రెసిడెన్షియల్ జోన్, కమర్షియల్ జోన్, ఇండస్ట్రియల్ జోన్ లుగా విభజించి ఎవరు ఏ పరిధిలోకి వస్తారో పూర్తిగా దాని ప్రకారం నిర్మాణాలకు అనుమతి లభించే అవకాశం ఉంటుందన్నారు. ఈనెల చివరి లోపు మాస్టర్ ప్లాన్ పై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ మరియు ఎమ్మెల్యేల సమయం తీసుకొని అధికారుల సమక్షంలో ప్రజాభిప్రాయసేకరణ కోసం సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ దిక్సూచిలా ఉంటుందన్నారు.వ్యవసాయ భూములలో రైతు భరోసా,రుణమాఫీ,ఉచిత విద్యుత్ సౌకర్యాలు పొందుతూ,కమర్షియల్ ఫాంస్ గా,రిసార్టు లుగా వ్యాపారం చేసుకునే వారు సుడా పర్మిషన్ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఇక అంగారిక టౌన్ షిప్ లో ప్లాట్లు కొన్న వారికి మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం కృషి చేస్తున్నామని అన్నారు.గతంలో వేలం ద్వారా వచ్చిన నిధులతో గత పాలకులు అభివృద్ధి చేయాల్సి ఉండే చేయకపోవడం వల్ల వేలంలో ప్లాట్లు కొన్న వారంతా సొసైటీగా ఏర్పడి పలుమార్లు మా దృష్టికి తీసుకు రావడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం రెండు కోట్లతో పనులు చేయడానికి టెండర్లు పిలిచామని వెంటనే పనులు ప్రారంభిస్తామని ఈ పనులు పూర్తయ్యే లోపు మిగితా నిధులు మంజూరుకు కృషి చేస్తామన్నారు.ప్రభుత్వంలో లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్నిగా పలు కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికి సహకరించి, ఇప్పుడు గత నాలుగు నెలలుగా సుడా చైర్మన్ గా తన పనితీరును ఎప్పటికప్పుడు మీడియా ద్వారా చేరవేస్తున్న మీడియా ప్రతినిధులందరికీ కోమటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో సుడా అభివృద్ధికి అందరి సహకారం అవసరమని,అందరూ ఎల్లవేళలా సుడాభివృద్ధికి సహకరిస్తారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ విలేఖరుల సమావేశంలో సయ్యద్ ఖంరొద్దిన్ ,కుర్ర పోచయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దండి రవీందర్,లయక్,షబానా మహమ్మదీజ తా రెడ్డి,ముల్కల కవిత,తిరుమల,హసీనా, మహాలక్ష్మి,మాసుంఖాన్,సత్యనారాయణ రెడ్డి,కిరణ్ రెడ్డి,సుదర్శన్,షేహెన్వా,అస్తపురం రమేష్, కొట్టె ప్రభాకర్,బషీర్,భారీ,ఖలీల్,నదీమ్,తమ్మడి ఎజ్రా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఫుట్బాల్ క్రీడ విశ్వ క్రీడని, ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందినదని ఈ క్రీడలో పాల్గొనడానికి ఆసక్తి చూపుతాని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఇటీవల కాలంలో గోదావరిఖనిలో నిర్వహించినటువంటి జోనల్ స్థాయి ఎస్.జి.యఫ్ అండర్ 14 ఫుట్బాల్ ఎంపిక పోటీలలో పాఠశాలకు చెందిన యన్. నిశితల్, 8తరగతి, డి. సహస్రరెడ్డి, 9వ తరగతి, యం.డి ముక్రామ్, 8వ తరగతి, హేమంత్, 9 వ తరగతి లు అసమాన ప్రతిభను కనబరచడమే కాకుండా త్వరలో మహబూబ్ నగర్ లో నిర్వహించబోయే ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవడం చాలా గొప్ప విషయం అని అన్నారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా విద్యార్థులకు పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి భవిష్యత్తులో నిర్వహించబోయే మరిన్ని పోటీలలో అత్యుత్తమ ప్రతిభను చాటి ఘనవిజయాల వైపు ప్రయాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్వేరోస్ జాతీయ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య చొప్పదండి**

చొప్పదండి పట్టణ కేంద్రంలో గురువారం రోజు స్వేరోస్ నెట్వర్క్ జిల్లా అధ్యక్షులు పర్లపెల్లి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 27 న జరిగే స్వేరోస్ జాతీయ సమావేశం బహిరంగ సభకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ జాతీయ మహా సభలో వ్యాపార రంగంలో లాభాలు ఎలా సాధించాలి, వ్యాపారం ఎలా చేయాలి అనే అంశమే ప్రధానంగా నిపుణులైన వ్యాపారవేత్తల ద్వారా సలహాలు సూచనలు వారి అనుభవాలు తెలియజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి అరవింద్, ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి తడగొండ ప్రవీణ్ కుమార్,పర్లపల్లి వినోద్, చొప్పదండి పట్టణ అధ్యక్షులు కొత్తూరి శ్రావన్, మాచర్ల ప్రదీప్ పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో శేఖర్ రావు కే ట్రస్మా మద్దతు

- ట్రస్మా నాయకుల ప్రకటన

**సూర్య జమ్మికుంట**

కరీంనగర్ మెదక్ అదిలాబాద్ నిజామాబాద్ పట్టభద్రుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ట్రస్మా రాష్ట్ర సలహాదారు యాదగిరి శేఖర్ రావుకు ప్రభుత్వ మోదిత పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) తన సంపూర్ణ మద్దతు ఆయనకే ప్రకటిస్తున్నట్లు ట్రస్మా నాయకులు ప్రకటించారు. గురువారం జమ్మికుంట పట్టణంలో వివిధ పాఠశాలల్లో కళాశాలలో ఆయన పట్టభద్రుల ఓటర్ల నమోదు పై పట్టభద్రులకు ప్రైవేటు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట కాకతీయ ఉన్నత పాఠశాలలో ట్రస్మా నాయకులు యాదగిరి శేఖర్ రావుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలన్నీ యాదగిరి శేఖర్ రావుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. 22 సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రభుత్వ మోదిత పాఠశాలల సమస్యలపై శేఖర్ రావు అనేక



సందర్భాల్లో పోరాటం చేశాడని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలు ప్రజలను దోపిడీ చేస్తుంటే ఉపాధి కోసం పెట్టుకున్న బడ్జెట్ పాఠశాలల పరిరక్షణ కోసం శేఖర్ రావు అలుపెరుగని పోరాటం చేశాడని అన్నారు. 2002 నుంచి 2024 వరకు ట్రస్మా ఖమ్మంలో ఏర్పాటైన కాలం నుండి నేటి వరకు ప్రైవేటు పాఠశాలల అనేక సమస్యలను ఆయన పరిష్కరించాడని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ప్రభుత్వం ద్వారా శిక్షణ ఇప్పించేందుకు కృషి చేశాడని ఇంతే కాకుండా కరోనా సమయంలో ప్రైవేటు ఉపాధ్యాయులకు రెండు వేల రూపాయలతో పాటు 25 కిలోల సన్నబియ్యాన్ని ప్రభుత్వం ద్వారా ఇప్పించిన ఘనత ఆయనదేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ పాఠశాలలకు సమస్య వచ్చిన తనది అనుకుంటూ ముందుండే శేఖర్ రావుకు తప్ప ట్రస్మా పాఠశాలలో వేరే వ్యక్తులకు మద్దతు ఇవ్వడం జరగదని వారు స్పష్టం చేశారు. కొంతమంది వ్యక్తులు తమ అవసరాల కోసం మా పాఠశాలల వద్దకు వచ్చి మభ్యపెడుతున్నారని వారికి మాకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ట్రస్మ పాఠశాలలు కేవలం పట్టభద్రుల ఎమ్మెల్సీ శేఖర్ రావుకు మాత్రమే మద్దతు ఇస్తున్నాయని అన్నారు. ఇంతకాలం ఎవరి కోసమో పని చేశాము కానీ ఇప్పుడు మా బాగోగులు చూస్తున్న వ్యక్తి కోసం మేము స్వచ్ఛందంగా ముందుకు వచ్చామని, మా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు సైతం ఆయనకే మద్దతు ప్రకటించారని అన్నారు. అందుకే ట్రస్మా పాఠశాలల ముందు బహిరంగంగా శేఖర్ రావుకు మద్దతు ప్రకటిస్తూ ఫ్లెక్సీలు కట్టామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు సంపత్ రావు, సుధాకర్ రావు, ప్రతాప్ రెడ్డి, కృష్ణారెడ్డి, కోమల్ రెడ్డి, వి వెంకటేశ్వర్లు, బి రాజ్ కుమార్, కోటేశ్వర్ యాదవ్, ఎం ప్రసాద్ పి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఇష్టం తో ఆయిల్ ఫామ్ పంటలు సాగుచేయ్యాలి.

- ఉపాధి హామీ పనుల మీద అవగాహన సదస్సు.

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం, రేకొండ గ్రామపంచాయతీ ఆవరణలో ఉపాధి హామీ పనుల మీద అవగాహన సదస్సు నిర్వహించిన అధికారులు, వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటలకు రసాయినిక మందులు తక్కువ వాడొచ్చని, క్రిమిసహాక మందులు తక్కువ కాలంలో పిచికారి చేసుకోవచ్చని తక్కువ పెట్టుబడి తో, ఎక్కువ లాభాలు ఆయిల్ ఫామ్ పంట మీద ఎక్కువ లాభాలు పొందవచ్చని, ఆయిల్ ఫామ్ పంట దిగుబడి వచ్చే వరకు అదే భూమిలో పెసర, వేరుశెనగ బబ్బేర్లు ,ఇతర పంటలు వేసుకోవచ్చు అని తెలిపారు. నాటు కోళ్లను రైతులు వ్యవసాయ భూమి వద్ద పెంచుకుంటే, నాటు కోళ్ల ఫామ్ కు షెడ్డు నిర్మాణం కోసం పూర్తి సబ్సిడీతో ఇస్తామని తెలిపారు, బయిలర్ కోడి గ్రుడ్డు కంటే, నాటు కోడి గ్రుడ్ల తింటే ఎక్కువ బలంతో పాటు,ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తే ఒక్క గుడ్డుకు 8 నుండి 10 రూపాయల చొప్పున లాభం వస్తుందని తెలిపారు.నాటు కోళ్ల ఫామ్ ను పెంచాలని అధికారులు సూచించారు. కొరండ్ల సంపత్ రెడ్డి భూమి వరకు రోడ్డు నిర్మాణ పనుల కోసం తీర్మానించడం జరిగింది. అరిగెల ప్రభాకర్ వ్యవసాయ భూమి వద్ద నుండి పాండవుల రవీందర్ భూమి వరకు రోడ్డు నిర్మాణం కోసం పనిని గుర్తించడం జరిగిందన్నారు. నంది బండ నుండి కలవల మొగిలి భూమి వరకు ఉపాధి హామీ పనులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ ఉపాధి హామీ పనులను రైతుల సద్వినియోగం చేసుకోవాలని జాబ్ కార్డు పొందిన ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేకొండ ప్రత్యేక అధికారి నవ్య శ్రీ, సెక్రటరీ గోదారి అజయ్, ఏపీవో రాజయ్య, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ గోపగోని తిరుపతి, కారోబారి రాజు, రైతులు కలవల మొగిలి, గంగ్రత్ రామయ్య, కొరండ్ల సంపత్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు ,రైతులు ,మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వెలిచాల విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వినతి పత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు విగ్రహం ఏర్పాటు కోసం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థలం కేటాయించి అనుమతి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ కి గురువారం నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సరిళ్ల రతన్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దివంగత నేత జగపతి రావు గారి విగ్రహం ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించి అనుమతి ఇవ్వాలని కోరారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గండి రాజేశ్వర్, మాజీ నగర ప్రధాన కార్యదర్శి సరిళ్ల రతన్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండి శ్యామ్, పులి నరసింగం, కాసారపు కిరణ్, గండి గణేష్, పెద్ది రవి తదిరులు ఉన్నారు.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
శుక్రవారం 25 అక్టోబర్ 2024



# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం

## - కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

**సూర్య-కోరుట్ల**

అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాల వుతున్న పేద, మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని జివన్ గార్డెన్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యి 28 లక్షల 4వేల రూపాయల విలువ గల 72 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం



అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగం గానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడు తున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చయిన వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్ప నర్సయ్య, ఇబ్రహీం పట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్,వార్డు కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, జిందం లక్ష్మీనారాయణ ,మోర్తాడ్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు,సంఘ లింగం, మ్యాకల నర్సయ్య, ఎంభేరి సత్యనారాయణ,చిటిమేల్లి రంజిత్ గుప్తా, రిజ్వాన్ పాషా, ఏ ఆర్ అక్బర్, సోగ్రాభి, చిలువేరి విజ య్, తెడ్డు విజయ్,రూపాలత అశోక్, శ్రీరాముల అమరేందర్, కంద్లె నరేష్, జగనాథ్ లక్ష్మణ్, వాసిద్, ఆయుబ్, నర్సయ్య, కరుణాకర్ రావు, నరేష్,నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీర్పూర్ పోలీసుల పనితీరు భేష్

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ పోలీసుల పనితీరు భేష్ అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. వార్షిక తనిఖీ లో భాగంగా బీర్పూర్ పోలీస్ స్టేషన్ను గురువా రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ని సంప్ర దించవచ్చని అన్నారు. పోలీస్ స్టేషన్లో పెట్రోల్ కార్, బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధు లు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 10 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు



సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకు న్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో 5ఎస్ అమలు చేసిన తీరును, విధులు నిర్వహి స్తున్న సిబ్బంది వారి డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతా ల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీ లించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకో వాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగా హన ఉండాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, బీర్పూర్ ఎస్ఐ కుమారస్వామి సిబ్బంది పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం ప్రభుత్వ ధ్యేయం

## - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య రాయికల్**

రాయికల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ సమావేశం గురువారం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పాల్గొన్నారు.అనంతరం 317 జీవో ద్వారా తమకు అన్యాయం జరిగింది అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్కి నర్సింగ్ సిబ్బంది వినతి పత్రాన్ని అందజేసారు. సానుకూ లంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యమందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు.జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజ్,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుతో నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రానుందన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో నాణ్యమైన వైద్య సేవలు





అందించడానికి తన వంతుగా కృషి చేస్తాన న్నారు. సాధారణ ప్రసవాల కోసం వైద్యులు కృషి చేయాలనీ,ఒ.పి,ఐపి సేవలు కూడా బాగున్నాయ నీ,ఆసుపత్రి సేవలు సంతృప్తికరంగా ఉన్నాయ న్నారు. ఆసుపత్రి ని విస్తరించాల్సిన అవసరం ఉందని,ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్,బెడ్ల సదుపాయం,కొన్ని మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉందన్నారు.అనిమల్ కేర్ సెంటర్ ను జగిత్యాల లో ప్రారంభించుకున్నాము అని,కుక్క కాటుకు సంబంధించిన కేసులు కూడా అధికంగా వస్తున్నాయనీ,ఆంటీ రేబిస్ ఎల్లప్పుడూ ఉండేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,వైస్ చైర్మన్ రమాదేవి,జిల్లా వైద్యాధికారి డా.రామకృష్ణ,మెడికల్ ఆఫీసర్ డా.శశి కాంత్ రెడ్డి,డా.రజిత,ఎమ్మార్వో ఖయ్యూమ్, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య పెగడపల్లి**



రైతులు ఆరుగాలం శ్రమించి పండిం చిన పంటను దళారులకు అమ్మి మోస పోవద్దని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మె ల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మండలంలోని రామభద్రునిపల్లి, రాజారాం పల్లి, నామాపూర్, ఐతుపల్లి, మద్దులపల్లి, ల్యాగలమర్రి, గ్రామా ల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో గురువారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ నిబంధన అనుకూలంగా వరి ధాన్యం కొనుగోలు నిర్వహిస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అధికారులు చర్యలు చేపడతారని అని అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, ఏపీఎం సమత, మాజీ జెడ్పిటిసి కాసు గంటి రాజేందర్ రావు, ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**సూర్య-కథలాపూర్**

మండలంలోని చింతకుంట గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పిడుగు




సంజీవ రెడ్డి తెలిపారు.ఈ వైద్య శిబిరంలో 60 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 30మంది కి ఆపరేషన్ అవసరమని నిర్ధారించారని వారిని కరీంనగర్ రేకూర్తి కంటి ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎల్లాల ప్రతాప రెడ్డి, కోశాధికారి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీ నాగం భూమయ్య, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు మామిడిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, అల్లె పరమే శ్వర్, క్లబ్ సభ్యులు జనార్దన్ రెడ్డి, సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ

**సూర్య గొల్లపల్లి**

గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ పీడీ గ్రామంలో గురువారం 300లకి పైగా గోజాతి గేదె జాతి పశువులకి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. 3 నెలల పైబడిన



పశువులన్నింటికి టీకాలు వేయించాలని రైతులకి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వెటర్నరీ డాక్టర్ రవీందర్, సహాయ సిబ్బంది మధుమో హనరావు, సంధ్య, రవీందర్ నర్సయ్య, అజీజ్, రమేష్ పాల్గొన్నారు

# నూతన ఉపాధ్యాయులకు ఎంప్లాయీ ఐడీ కేటాయించాలి

**సూర్య జగిత్యాల అర్బన్**

నూతన ఉపాధ్యాయులకు ఎంప్లాయి ఐడి కేటాయించాలని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ల అమర్నాథ్ రెడ్డిలు కోరారు.



గురువారం జగిత్యాల ట్రెజరీ అధికారిని సోఫియాను కలిసి నూతనంగా 2024 డిఎస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు ఈ నెల 10వ తేదీ నుండి ఎంప్లాయ్ ఐడిలను కేటాయించాలని వినతి పత్రం ఇచ్చారు.

# ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**సూర్య-కథలాపూర్**

మండలంలోని దుంపెట, తక్కళ్ల పల్లి గ్రామాల్లో ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను బుధ వారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు.



దుంపేట గ్రామానికి చెందిన ఎండి రహీంకు రూ:17,500లు, ఎండి రషీద్ కు రూ:60 వేలు, తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన క్యాతం మోక్షిత కు రూ: 22 వేల చెక్కులను అందించారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల సంతోష్, తీగల మధు, చెదలు రమేష్, మొయినోద్దీన్, శ్రీరాములు, రవి తీగల రాజారెడ్డి, తోట శరత్, దొప్పల సతీష్, గడ్డం మహేష్, నక్క రాజేశం, నక్క శ్రవణ్, తమ్మెల్లా శ్రీహరి తదితరులు ఉన్నారు.

# రైతులకు రైస్ మిల్లర్లతో సంబంధం వుండొద్దు

**- ధాన్యం కొనుగోలులో కోతలు విధిస్తే సహించేది లేదు - అధికారులు దృష్టి సారించాలి**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**


ధాన్యం అమ్మిన తర్వాత రైతులకు రైస్ మిల్లర్లతో సంబంధం వుండొద్దని, ధాన్యం కొనుగోలులో కోతలు విధిస్తే సహించేది లేదని, దీనిపై అధికారులు దృష్టి సారించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ లో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మార్కెట్ అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం ధాన్యం కోతలు అనే పదానికీ తావు ఇవ్వనని స్పష్టం చేశారు. ప్రస్తుత సీజన్ వడ్లను కొనుగోలు సందర్భంగా ఎక్కడైనా కటింగ్ చేస్తే తాను అక్కడికి వచ్చి వాలతానని, సన్న రకాల ధాన్యానికి క్వింటాలకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు వడ్ల కటింగ్ పేరున కట్ చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సన్న రకం వడ్ల విషయంలో ఎలాంటి సందేహాలకు తావివ్వకూడదని, పరిమితం లేకుండా ఎన్ని క్వింటాళ్ల సన్న వడ్లు అమ్మినప్పటికీ అమ్మిన మొత్తానికి వారికి బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. గతంలో రుణమాఫీ చేయని బీఆర్ఎస్ పార్టీ నేతలు రైతుల్లో కావాలని అపోహలు సృష్టిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు



ఏమాత్రం అన్యాయం జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, రైతు ప్రభుత్వంగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏమాత్రం అన్యాయం జరిగిన తాను ముందుండి రైతుల పక్షాన నిలబడతానని భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్థక శాఖ వారి 21వ అఖిల భారత పశుగనన తెలంగాణ వారి వాల్ పోస్టర్ ను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, ఉన్నత శ్రేణి కార్యదర్శి పృథ్వి రాజ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆల్ల సుమన్ రెడ్డి (పోత్కపల్లి ప్యాక్స్ చైర్మన్), కొమ్ము కరుణాకర్, సోమ చంద్రయ్య, మడగోని శ్రీనివాస్, కొలిపాక కనకయ్య, వేగోలపు పెద్ద రాజేశం, పిట్టల కొమురయ్య, ఎం.డి గౌస్ మియ, గోపతి సదానందం, కొల్లూరి రామచంద్రం, తిప్పరపు ప్రభాకర్, సరోత్తం రెడ్డి, ఎడ్ల మహేందర్, అధికారులు పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

**లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ**

పెద్దపల్లి పట్టణంలోని ఆర్కే గార్డెన్స్‌లో సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పెద్దపల్లి నియోజకవర్గనికి చెందిన వివిధ ప్రాంతాలకు చెందిన 301 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ 80,58,000/-(ఎనభై లక్షల యాభై ఎనిమిది వేల) విలువగల చెక్కులు పంపిణి చేశారు. అలాగే పెద్దపల్లి మండలం, పట్టణానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ 115 మంది లబ్ధిదారులకు 1,15,13,340/- (ఒక కోటి పదిహేను లక్షల పదమూడు వేల ముడు వందల నలభై) రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు శాసనసభ్యుడిగా గెలిచినప్పటినుండి 1800 పైగా చెక్కులను ఇవ్వడం జరిగిందని అన్నారు. కొత్తగా పెద్దపల్లి మండలం, పట్టణంలో 115 మందికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందించినట్లు తెలిపారు. దాదాపు ఈ 10 మాసలల్లో వివాహ అయిన 500 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందించామని తెలిపారు.



# పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికల ఫలితాలు

**- కోర్టు అనుమతితో రెండేళ్లు పెండింగ్ లో ఉన్న మత్స్యశాఖ సంఘం ఫలితాలు**

**- ఎట్టకేలకు కునారం, మంగపేట్ సహకార సంఘం డైరెక్టర్ల ఫలితాలు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం, మంగపేట గ్రామ మత్స్య సహకార సంఘం ఎన్నికల ఫలితాలు పోలీస్ బందోబస్తు మధ్య గురువారం ఎన్నికల అధికారులు ప్రకటించారు. 2022 ఆగస్టు 1వ తేదీన కూనారం, మంగపేట గ్రామాల మత్స్య సహకార సంఘం ఎన్నికలు నిర్వహించగా హైకోర్టులో సంఘం సభ్యుడు పిటిషన్ దాఖలు చేయగా ఎన్నికలు నిలిపివేయాలని కోర్టు ఉత్తర్వులు ఇవ్వడంతో ఎన్నికల అధికారులు ఎన్నికలను నిలిపివేశారు. ఈనెల 18న తిరిగి మత్స్య సహకార సంఘ ఫలితాలు విడుదల చేయాలని కోర్టు ఆదేశించడంతో, అధికారులు 21న నోటీసులు అందజేసి



గురువారం ఎన్నికల అధికారులు కూనారం గ్రామంలోని సింగిల్ విండో కార్యాలయంలో మత్స సహకార సంఘం ఓట్ల లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికైన 9 మంది డైరెక్టర్లను ఎన్నికల అధికారులు ప్రకటించి గెలుపొందిన పత్రాలు అందజేశారు. ఎన్నికల ఫలితాలు విడుదల కావడంతో ముదిరాజ్ కులస్తులు బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఫలితాలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి పలకల సురేందర్ రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 8 గంటలకు కూనారం సింగిల్ విండో కార్యాలయంలో అధ్యక్ష ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రేపు జరగబోయే ఎన్నికలు ఈరోజు గెలుపొందిన 9 డైరెక్టర్లు మాత్రమే పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి సురేందర్ రెడ్డి, సీఐ సుబ్బారెడ్డి ఎస్ఐలు, వెంకటేష్ ,నరేష్ ఏఎస్ఐ భాస్కర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం పొందడం భారతీయులందరికీ గర్వకారణం

**సూర్య మంథని**



ఐక్యరాజ్య సమితిలో భారత దేశం శాశ్వత సభ్యత్వం పొందడం భారతీయులందరు గర్వించదగ్గ విషయమని బీజేపీ నాయకులు సత్యప్రకాశ్, సబ్బని సంతోష్‌లు అన్నారు. మంథనిలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 65 ఏళ్ల అధికారంలో ఉన్నా ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం రాక పోవడానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తన బలమైన ధోరణి వినిపించక పోవడమే అని అన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ కేవలం 10 సంవత్సరాల కాలంలో ఐక్యరాజ్య సమితి శాశ్వత సభ్యత్వాన్ని భారతదేశానికి దక్కించిందన్నారు. ఇందుకు ప్రధాని మోదీ పాలన, ధౌత్యమే కారణమని, ప్రపంచ దేశాలను ధౌత్య సంబంధాలతో ఒప్పించి మెప్పించి శాశ్వత సభ్యత్వాన్ని తీసుకువచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీదన్నారు. ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు బాగుండాలని, సుఖః సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించేది భారతదేశమని, యావత్ ప్రపంచమే గ్రహించిందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ దేశాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రానున్న రోజుల్లో యుద్ధాలు రాకుండా సైతం మోదీ చర్యలు తీసుకుంటారన్నారు. బీజేపీ పాలనతో దేశం రానున్న రోజుల్లో సూపర్ పవర్ దేశంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోగోజు శ్రీనివాస్, రాపర్తి సంతోష్, చిలువేరి సతీష్, రమేష్, లక్ష్మణ్, శంకర్, అశోక్‌లు పాల్గొన్నారు.

## మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీనివాస్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీలో జిల్లాకు చెందిన ఇద్దరికి చోటు దక్కింది. హైదరాబాదులో గురువారం జరిగిన మీసేవ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర కమిటీని రాష్ట్ర అధ్యక్షులు భైరశంకర్ ప్రకటించారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నగునూరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యుడిగా బండారి రాజ్ కుమారును నియమించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా మీసేవ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈఎస్డికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర కమిటీలో చోటు దక్కించుకున్న నగునూరి శ్రీనివాస్, బండారి రాజ్ కుమారును పలువురు అభినందించారు. మీసేవ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని శ్రీనివాస్, రాజ్ కుమార్ తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన పెద్దపెల్లి జిల్లా మీసేవ నిర్వాహకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కునారంలో మత్స్యశాఖ సహకార సంఘం సభ్యుల సంబరాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామంలో గురువారం మత్స్యశాఖ సహకార సంఘం సభ్యులు సంబరాలు జరుపుకున్నారు. గత రెండేళ్ల నుండి కోర్టు అనుమతితో పెండింగ్ లో ఉన్న మత్స్యశాఖ సహకారం సంఘం ఎన్నికలు ఎట్టకేలకు కోర్టు తీర్పుతో మళ్లీ గురువారం ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి కావడంతో సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికైన వారిలో ఎలవేని స్వామి, కంకణాల నరసయ్య, జంగిటి సదయ్య, జంగిటి సదానందం, పెండెం రాజేశం, జంగిటి కొమురయ్య, పిట్టల సదానందం, ముడుసు రాజు, చుంచు రమేష్ లు ఉన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచిపెట్టుకొని సంబరాలు జరుపుకున్నారు.

## మంథని మున్సిపల్ పరిధిలో బీసీ కమ్యూనిటీ హాల్‌కు స్థలాన్ని కేటాయించాలి

**సూర్య మంథని**



మంథని మున్సిపాలిటి పరిధిలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్‌జీ గురువారం కోరారు. ఈ మేరకు స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా, మున్సిపల్ కమీషనర్ మనోహర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రస్తుతం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గతంలోనే రూ. 5లక్షల నిధులు మంజూరు చేశారన్నారు. మంథనిలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం గోదావరినదికి వెళ్లే సబ్ స్టేషన్ వద్ద ఉన్న భూమిలో కొంత భూమిని కమ్యూనిటీ హాల్‌కు కేటాయించేలా కృషి చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- శ్రీరామ జిన్నింగ్‌లో పత్తి పరిశీలన**

**- జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



రైతులు పత్తి నీ మార్కెట్లో గాని, జిన్నింగ్ మిల్లులో గాని విక్రయించేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటిస్తే మద్దతు ధర లభిస్తుందని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి అన్నారు. గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పెద్దపల్లి మార్కెట్ యార్డు, రాఘవపూర్ శ్రీరామ జిన్నింగ్ మిల్ నందు సిసిఐ మరియు మార్కెటింగ్ అధికారులచే పత్తి యొక్క నాణ్యత ప్రమాణాలు మరియు తేమ శాతం పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంవో మాట్లాడుతూ రైతులు పత్తిని మార్కెట్ యార్డుకు లేదా సీసీఐ కొనుగోలు సెంటర్ కు తీసుకువచ్చె సమయంలో తేమ శాతం 8% నుండి 12%లోపు తీసుకువచ్చినచో సి.సి.ఐ., అధికారులు పత్తిని కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఐ సెంటర్ ఇంచార్జ్ అధికారి రత్నాకర్, ఉన్నత శ్రేణి కార్యదర్శి పృథ్వీరాజ్, జిన్నింగ్ మిల్ యజమానులు సతీష్ రెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఫామ్‌హౌస్‌లకు ఉచిత విద్యుత్

**- సెస్ చైర్మన్ ఇలాకాలో జరుగుతున్న తంతు - ఏడాదిన్నరగా వ్యవసాయ కోటాలో ఉచిత విద్యుత్ వినియోగం**

**- ఫిర్యాదులు అందినా పట్టించుకోని సెస్ చైర్మన్, అధికార యంత్రాంగం - సెస్ సంస్థకు లక్షల్లో నష్టం**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ధనికులు కట్టుకునే ఫామ్ హౌస్ లకు ఉచిత విద్యుత్ సేవలు అందిస్తూ తరిస్తున్నారు సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ సెస్ అధికారులు, పాలకవర్గం. పేద నేతన్నలు వందల రూపాయల్లో బిల్లు బకాయిలు ఉంటే విద్యుత్ కనెక్షన్లు తొలగించే అధికారులు బలిసిన వారు కట్టుకునే ఫామ్ హౌస్లకు మాత్రం ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ శివారులో రెండు ఎకరాల స్థలంలో నిర్మించిన ఫామ్ హౌస్ కు గత ఏడాదిన్నరగా వ్యవసాయ దారులకు అందించే ఉచిత విద్యుత్ పథకం కింద అక్రమ విద్యుత్ కనెక్షన్ కొనసాగుతున్నప్పటికీ అధికారులు సహకరిస్తున్నారు. సాక్షాత్తు సెస్ చైర్మన్ చిక్కాల రామారావు డైరెక్టర్ గా ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో ఈ తంతు జరుగుతుండడం విస్మయానికి గురి చేస్తోంది. రెండు ఎకరాల స్థలంలో మామిడి తోట తో పాటు మూడంతస్తుల బిల్డింగ్, స్విమ్మింగ్ పూల్ తో సహా కట్టుకున్న డబ్బున్న మహారాజుకు ఉచిత విద్యుత్ అందజేయడం వెనుక మతలబు సెస్ అధికారులకే తెలియాలి. బిల్డింగ్ నిర్మాణం జరుగుతున్నప్పుడు సెకండ్ కీటగిరిపై ఒక మీటరు మంజూరు చేసిన అధికారులు వ్యవసాయ కనెక్షన్లు మాత్రం తొలగించకపోవడం విశేషం. మూడంతస్తులతో విలాసవ ంతంగా నిర్మించిన ఆ ఇంటి నిర్మాణ సమయంలో ఉపయోగించిన కరెంటు బిల్లుల పై కూడా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏదో పేరుకు మీటర్ కనెక్షన్ తీసుకుని నిర్మాణం మొత్తానికి ఉచిత విద్యుత్తును ఉపయోగి ంచుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిల్డింగ్ నిర్మాణంతోపాటు మామిడి తోటకు, స్విమ్మింగ్ పూల్ నిర్వహనకు అయ్యే నీటిని వ్యవసాయ కనెక్షన్ పేరిట ఏర్పాటు చేసుకున్న బోరు నుండి వాడుతున్నప్పటికీ అధికారులు ఎటువంటి చర్య తీసుకోలేదు. ఈ విషయమై సంస్థలో ఫిర్యాదు అందినప్పటికీ వ్యవసాయ కనెక్షన్ తొలగించకపోగా ఫిర్యాదు తీసుకునేందుకు సైతం అధికారులు నిరాకరించడం విశేషం. మరోవైపు ఫామ్ హౌస్ పై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఇప్పుడు కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేకం గా విద్యుత్ పోల్లు ఏర్పాటు చేసి కనెక్షన్ ఇవ్వడానికి అధికారులు సిద్ధపడు తున్నారు. అయితే గత ఏడాదిన్నారగా అక్రమ మార్గంలో వ్యవసాయ కనెక్షన్ పేరిట ఉచిత విద్యుత్ను వాడుకున్న ఫామ్ హౌస్ యజమానికి జరిమానా విధించడం మాత్రం చేయడం లేదు. లక్షలాది రూపాయలు సెస్ సంస్థకు ఆదాయం కోల్పోతున్నా రక్షించాల్సిన సెస్ పాలకవర్గం కానీ చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తోంది. ఎటువంటి వరి పొలం లేకుండా కేవలం మామిడి తోట తో పాటు విలాసవంతమైన బిల్డింగ్ కలిగి ఉన్న ప్రాంతానికి ఉచిత విద్యుత్ అందించడంపై సెస్ చైర్మన్ చిక్కాల రామారావు స్పందన మరింత విస్తు గొలుపుతోంది. ఫామ్ హౌస్ లో ఉన్న మామిడి తోటకు ఉచిత విద్యుత్ వాడుకోవచ్చని కేవలం బహుళ అంతస్తుల భవనానికి మాత్రమే కరెంట్ బిల్లు చెల్లిస్తే సరిపోతుందని చెప్పడం గమనార్హం. నిబంధనల ప్రకారం ఫామ్ హౌస్ లాంటి విలాసాలకు వాడుకునే వ్యవసాయ క్షేత్రాలకు ఉచిత విద్యుత్ అందించడం చట్ట ప్రకారం కుదరదు. అయితే ప్రజా ధనాన్ని రక్షించాల్సిన సెస్ సంస్థ చైర్మన్ మాత్రం బడా బాబులకు వంత పాడుతూ సెస్ సంస్థకు నష్టాలు తెచ్చేలా ప్రయత్నించడం గమనార్హం



**ఫామ్ హౌస్ లోని తోటలకు ఉచిత విద్యుత్ వర్తిస్తుంది**

**- సెస్ చైర్మన్ చిక్కాల రామారావు**



డబ్బున్న ధనవంతులు నిర్మించుకునే ఫామ్ హౌస్లలో ఏర్పాటు చేసుకునే తోటలకు నీటిని అందించేందుకు ఉండే బోర్ మోటార్లకు ఉచిత విద్యుత్ అందించవచ్చని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. తంగళ్ళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీ శివారులో ఏర్పాటుచేసిన ఫామ్ హౌస్ లో ఉచిత వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ పై ప్రశ్నించగా ఆయన సమాధాన మిచ్చారు. తోటకు వాడుకునే నీళ్ళకు ఉపయోగించే బోరుకు ఉచిత విద్యుత్ ఇవ్వవచ్చని ఇందులో చట్టవీరుద్ధంగా ఏమీ జరగలేదని పేర్కొన్నారు.



# హాస్టళ్ల నిర్వహణలో అధికారులు

**- నిరంతరం అప్రమత్తంగా ఉండాలి**

**- నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

హాస్టళ్ల నిర్వహణలో అధికారులు, సూపరింటెండెంట్లు, వార్డెన్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు.గురువారం కరీంనగర్‌లోని బాలసదనం, సఖిసదన్, శిశుగృహ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ వసతిగృహాల్లోని పలు రికార్డులను పరిశీలిం చారు. పిల్లలు, శిశువులు, వర్కింగ్ ఉమెన్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో పిల్లల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను, వసతులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతిగృహంలో ఉండేవారి అన్ని వివరాలను రికార్డు చేయాలని అన్నారు. ప్రతి రికార్డును పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వసతిగృహాల సూపరింటెండెంట్లు, వార్డెన్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శిశుగృహాలోని శిశువుల కోసం అవసరమైన అన్ని సౌకర్యాలూ కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. బాలసదనం పాతభవనం స్థానంలో నూతన భవన నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.హాస్టళ్లల్లో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయట ఆహారం హాస్టల్లోకి రానివ్వొద్దన్నారు. విద్యార్థులను కూడా బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. హాస్టళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సురక్షితమైన నీటినే తాగునీటిగా అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు శాఖ పనితీరు ప్రజలకు తెలిపేందుకే "ఓపెన్ హౌస్"

**- విద్యార్థులు విద్యతో పాటు సమాజంపై అవగాహన పెంచుకోవాలి**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వివిధ అంశాలపై విధ్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి విద్యార్థులకు ఓపెన్ హౌస్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ఉద్యేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వివిధ అంశాలపై విధ్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఊదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింద న్నారు. విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలని అన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని ఫంక్షన్నింగ్ ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అందు కోసం స్టాల్స్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఫ్రెండ్లీ పోలిసింగ్ విధనం ద్వారా ప్రజలకు దగ్గర అవుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం డే అండ్ నైట్ బీట్స్, పెట్రోలింగ్ వ్యవస్థలు ఏవిధంగా పనిచేస్తాయ నీ వివరించారు. పోలీసు శాఖ నేరస్తులను సులువుగా గుర్తించడం కోసం అభివృద్ధి చేసిన ఫేస్ రికగ్నిషన్ సిస్టం, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి నూతన సాంకేతికతలు,



నేరాలు జరగకుండా నివారించడం, జరిగిన నేరాన్ని త్వరగా చేదించడం లో సి.సి కెమెరాలు ఏవిధంగా ఉపయోగపడతాయో అవగాహన కల్పించారు. మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ఏర్పాటయిన షీ టీమ్ లు, భరోసా సెంటర్ ఏవిధంగా పని చేస్తాయి, పోలీస్ శాఖ ఉపయోగించే ఆయుధాలు, వాటి పనితీరు, ఏ సందర్భాలలో ఉపయోగపడతాయి అని వివరించడం జరిగింది. బాంబ్ స్క్వాడ్స్ ఏవిదంగా బాంబులను పనిచేయకుండా చేస్తాయో, సైబర్ నేరాల గురించి ఏవిధంగా అప్రమత్తంగా వుండాలి, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, ఏదైనా సైబర్ క్రైమ్ కు గురి అయినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి మీ యొక్క ఫిర్యాదు నమోదు చేయాలని వివరించారు. పై విషయాలకు సంబంధించి అర్మోరర్లు, బాంబ్ స్క్వాడ్ టీం, IT Core భరోసా సిబ్బంది, షిటీమ్, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్ సిబ్బంది విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరును వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో అడిషనల్ ఎస్పీ భీం రావ్, డిఎస్పీ రఘు చందర్, ఆర్.ఐ లు కిరణ్ కుమార్, రామక్రిష్ణ వేణు, ఐటి కోర్, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, రఫిక్ ఖాన్, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ రాజు, RSIలు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం పాలకుర్తి మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కుక్కల గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్, జయ్యారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను శుభ్రం చేయాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాఠశాలల పారిశుధ్యం పై పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పిల్లలకు అందించే మధ్యాహ్నం భోజనం, అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం నాణ్యత అంశంలో అప్రమత్తంగా ఉండాలని, అంగన్వాడి కేంద్రాలలో గుడ్లు,తదితర వాటి విషయం లో జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని , బేస్ లైన్ టెస్ట్ సమర్థవంతంగా నిర్వహిస్తూ క్రమ పద్ధతిన విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. పాఠ్యాంశాల బోధనకు ఉపాధ్యాయులు సమర్థవంతమైన టీ.ఎల్.ఎంలను వినియోగించాలని కలెక్టర్ తెలిపారు.పుట్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ సేవలను కచ్చితంగా అమలు చేయాలని, ఓపి సమయాలు వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండాలని అన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి సర్వే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న హెల్త్ క్యాంప్ ను తనిఖీ చేసి పేషంట్ లకి అందుతున్న సేవలు అడిగి,తగు మందులు ఇవ్వాలని ఆదేశించారు.అనంతరం అంతర్గాం మండలంలోని బ్రాహ్మణపల్లి లంబాడి తండా వద్ద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రామగుండం కార్పొరేషన్ లో ఉన్న ఐటిఐ కేంద్రం కలెక్టర్ తనిఖీ చేశారు.వాటీర్ పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పౌరుల రక్షణ కోసం పోలీసుల త్యాగాలు

## - పోలీసుల సేవల పై విద్యార్థులకు అవగాహన - ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ






**సూర్య, హుజురాబాద్**

సమాజంలో ముఖ్యులైన పౌరుల సంరక్షణ ప్రథమ కర్తవ్యంగా పోలీసులు తమ సేవలను అందిస్తూ అనేక త్యాగాలను చేస్తున్నారని, వారి సేవలు మరువలేనివని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ అన్నారు. గురువారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు చేస్తున్న పలు సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు పోలీసుగా భావించాలని, ప్రజల సంరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్న వారికి సహకారం అందించాలని అన్నారు. పోలీసులు సమాజంలో ఒక వ్యక్తిగా ఉంటూ సమాజ రక్షణ కోసం తన బాధ్యతను నిర్వర్తిస్తున్నాడని అన్నారు. ప్రతి వ్యక్తి పోలీసు విధులకు ఆటంకం కలిగించకుండా సహకరించాలని సూచించారు. పోలీసు విధులను ప్రజలు తెలుసుకోవాలని అవగాహన పెంచుకోవాలని, అప్పుడే పోలీసు వ్యవస్థ పట్ల నమ్మకం పెరుగుతుందని అన్నారు. మహిళల సంరక్షణ కోసం షీ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ర్యాగింగ్ గాని ఇతర మహిళల సమస్యల గురించి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు వెంటనే షీ టీములను సంప్రదించాలని అన్నారు. ప్రతిరోజు రహదారులపై ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ కొందరు ప్రాణాలు కోల్పోతుండగా మరికొందరు అంగవైకల్యం చెందుతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గాలంటే ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు రహదారి భద్రత నియమాలు తప్పనిసరి తెలిసి ఉండాలని అన్నారు. దానివల్ల రహదారులపై ఎలా వెళ్లాలి, ఎలా వ్యవహరించాలి అనేది తెలుస్తాయని అన్నారు. పోలీసులు ప్రజల రక్షణ కోసం ఉపయోగించే తుపాకుల గురించి తెలుసుకోవాలని, వాటి నిర్వాహణ ఇతర విషయాలను పిల్లలకు వివరించారు. కేసులు ఎలా పెడతారు, ఎఫ్ఐఆర్ అనగానేమిటి ఇతర పోలీసు పరిభాషను విద్యార్థులకు ఆయన వివరించారు. ఎవరిపై కేసులు పెడతారు, ఎవరిని సంప్రదించాలి అనే విషయాలను ఉదాహరణలతో పిల్లలకు వివరించారు. పోలీస్ చట్టాల పట్ల విద్యార్థులకు అవగాహన ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని పలు తుపాకులను, స్పీడ్ గన్, మెటల్ డిక్టేటర్, తదితరాంశాలపై ప్రదర్శన ఇచ్చారు. పట్టణంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, విద్యార్థినీలు పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీసుల నుండి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్, జమ్మికుంట సిఐ వరగంటి రవి, షీ టీం సిఐ విజయలక్ష్మి, సరేలాల్, ఏఎస్ఐ రాజేశ్వరరావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్

## - లాభసాటి పంట ఆయిల్ ఫామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి
## - ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్ పై రివ్యూ నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష




**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపెల్లి జిల్లాలో కొత్తగా 1000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం నూతనంగా 324 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు ప్లాంటేషన్ చేయడం జరిగిందని, మరో 350 ఎకరాలలో ప్లాంటేషన్ చేయడానికి సన్నద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ నాటికి పెద్దపెల్లి జిల్లాలో కొత్తగా 1000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు మొక్కల ప్లాంటేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ సాధన దిశగా వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుంచి మొక్కలకు, డ్రిప్ కోసం వెంటనే డీడీలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. డీడీలు సమర్పించిన రైతులకు మొక్కల సరఫరా, డ్రిప్ సౌకర్యం ఏర్పాటు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డి.హెచ్.ఎస్.ఓ జగన్మోహన్ రెడ్డి, ఏడిఏ కాంతారావు, హార్టికల్చర్ అధికారులు జ్యోతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆదివారంలోగా ఎల్ ఆర్ ఎస్ ఆన్‌లైన్ ధరఖాస్తులు పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

జిల్లా మున్సిపాలిటీలలో ఎల్ ఆర్ ఎస్ ఆన్ లైన్ ధరఖాస్తులను ఆదివారంలోగా పూర్తి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అప్లికేషన్ డిస్పోజల్ గురించి అదనపు కలెక్టర్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొబైల్ యాప్ లో ఎల్ ఆర్ ఎస్‌కు సంబంధించి ఏ విధంగా అప్డేట్ చేయాలి అనేది సూచించారు. ఎల్ ఆర్ ఎస్ టీం కి కనీసం ప్రతిరోజు 20 అప్లికేషన్స్ చేయాలని తెలిపారు, ఇరిగేషన్, ఇండస్ట్రియల్ భూములకు సంబంధించిన అప్లికేషన్స్ వస్తే రిజెక్ట్ చేయాలని తెలిపారు. టీంకి కేటాయించిన ఇరిగేషన్ రెవెన్యూ సిబ్బందిని పాల్గొనాలని, ఐదు మున్సిపాలిటీలో ఉన్న అన్ని అప్లికేషన్స్ వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. అప్లికేషన్ ప్రాసెస్ చేసేటప్పుడు ఏదైనా తప్పుగా ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రతి వారం రివ్యూ తీసుకుంటా నని తెలిపారు. అలాగే ప్రతిరోజు ఎల్ ఆర్ ఎస్‌కు సంబంధించిన రిపోర్టు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ కి రిపోర్ట్ చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారికి సన్మానం



**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు నూతనంగా మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించినటువంటి విజయ్ కుమార్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆపిల్ కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి, కంఫర్ట్ గ్రామర్ స్కూల్ కరెస్పాండెంట్ వినయ్ కుమార్, సాయి చైతన్య విద్యానికేత కరస్పాండెంట్ చదువు నరసింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం



**సూర్య, కోనరావుపేట**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం కోనరావుపేట పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఇంచార్జి ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బంది పని విధానం, రిసెప్షన్ సెంటర్, లాకప్, రైటర్స్ రూమ్, వెపన్స్ గురించి విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు.

# గ్రామ పంచాయతీలకు బకాయిలు రూ.7 కోట్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లాలో గ్రామ పంచాయతీలకు రూ.7 కోట్ల బకాయిలు ఉన్నట్లు తెలిసింది. పెద్దపల్లి జిల్లాలో 13 మండలాలు, 266 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గత సంవత్సర కాలం క్రితం సర్పంచుల పదవీకాలం ముగిసింది. ఈ క్రమంలో సుమారు 20 నెలలు పైబడి సర్పంచులు గ్రామాలలో పెట్టబడి పెట్టి పనులు చేయించారు. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం అనా పైసా కూడా ఇవ్వలేదు. దీంతో సర్పంచులు అప్పుల్లో కూరుకొని పోయారు. ఈ విషయంపై అనేకమార్లు అధికారులకు వినతి పత్రాలు, ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో బకాయిల వివరాలను అందించాలని ఈ మధ్యకాలంలో ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో జిల్లా,మండల అధికారులు పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వం కు నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. డబ్బులు వస్తాయే! లేదో! తెలియదు కాని...మాజీ సర్పంచ్ లు ఎదురుచూసే పరిస్థితి నెలకొంది.

# నిర్విఘ్నంగామై వేములవాడ ట్రస్ట్ సేవలు

## - సాయినగర్ బాబా ఆలయంలో వస్త్ర దానం



**సూర్య, వేములవాడ**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిరోజు నిర్వహించే అన్నదాన కార్యక్రమంతో పాటు గురువారం సాయినగర్ సాయిబాబా ఆలయం వద్ద ట్రస్ట్ సభ్యులు బాయి సుమన్ శర్మ స్వాతి దంపతులు అందించిన చీరలు పేద మహిళలకు పంపిణీ చేయడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలాస రాజేందర్, పశువుల శ్రీనివాస్, ప్రతాప నటరాజు, సగ్గు రాహుల్, బోనాల శివకుమార్, బొడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్



**సూర్య-గోదావరిఖని**

దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గని కార్మికుల పనితీరు మదింపు ఆధారంగా అందించే పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్) దీపావళి బోనస్ శుక్రవారం సింగరేణి కార్మికులకు అందించేందుకు యాజమాన్యం అంగీకరించినట్లు గుర్తింపు కార్మిక సంఘం అధినేత వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. ఇటీవల న్యూఢిల్లీలో కోల్ ఇండియా యాజమాన్యానికి, ఐదు జాతీయ కార్మిక సంఘాలకు మధ్య జరిగిన ఒప్పందంలో పిఎల్ఆర్ బోనస్ రూ.93,750 లుగా నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నెల 31న దీపావళి పండుగ ఉన్నందున సింగరేణి లో కార్మికులకు దీపావళి బోనస్ చెల్లించాలని గుర్తింపు సంఘం ఏఐటీయుసి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడంతో ఈనెల 25న చెల్లించేందుకు అంగీకరించినట్లు సీతారామయ్య చెప్పారు.

# గ్రామాల్లో బెల్ట్ షాపులను తొలగించాలి



**సూర్య, కోనరావుపేట**

గ్రామాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్ దుకాణాలు ఎత్తివేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నాయకురాలు జవ్వాజి విమల డిమాండ్ చేశారు. కోనరావుపేట మండల కేంద్రంలోని స్వశక్తి మహిళ సంఘ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బెల్ట్ షాపుల వల్ల మహిళలు, పేద కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నారని,అధికారులు స్పందించి గ్రామాల్లో బెల్ట్ దుకాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళల కోసం వడ్డీలేని రుణాలు అందించి, వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పావలా వడ్డీ అమలు చేయాలని కోరారు. మహిళల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్

## - ప్రయాణికుడు మర్చిపోయిన పర్సును తిరిగి అప్పగింత



**సూర్య, బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన మహిళ మర్చిపోయిన పర్సును డ్రైవర్ కండక్టర్ భద్రంగా వారికి అందజేసి నిజాయితీ చాటుకున్నారు. బుధవారం రాత్రి కడెం బస్సులో తుంగూరికి చెందిన రజిత అనే మహిళ బస్సులో దిగే క్రమంలో పర్సు మర్చిపోయి దిగిపోగా డ్రైవర్ కృష్ణ కండక్టర్ ఇద్దరు రాత్రి భద్రపరచుకొని ఉదయం తుంగూరులో కార్గో సెంటర్ లో మహిళా బంధువులకు అందజేశారు. దాదాపుగా 8,000 విలువైన వస్తువులను డబ్బును తిరిగి అప్పగించిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ కండక్టర్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# అమరుల త్యాగాలు స్ఫూర్తివంతం

**- పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్ - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో విద్యార్థినీ విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి ఎస్పి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వారి త్యాగాలను స్మరిస్తూ జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై,పోలీస్ శాఖ పనితీరు తోపాటు వివిధ అంశాలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగహన పెంచుకోవాలని సూచించారు. తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ పని విధానం ఏమిటి, అది



ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏవిధంగా ఉపయోగపడుతుంది, పోలీస్ స్టేషన్లో అధికారులు, సిబ్బంది విధులు ఏవిధంగా ఉంటాయో విద్యార్థులందరూ అవగాహన పెంపొందించుకోవాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పోలీసు చట్టాలు, కేసుల చెదన, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ఉపయోగాలు, డాగ్, బాంబ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్





ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు,మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ఏర్పాటయిన షీ టీం, భరోసా సెంటర్, సైబర్ నేరాలు,పోలీస్ శాఖలో ఉపయోగిస్తున్న ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం,పోలీస్ స్టేషన్ పని తీరు, డయల్ 100 లాంటి అంశాలపై పోలీసు అధికారులు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, మధుకర్, ఆర్.ఎస్.ఐ సాయికిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## తాళం వేసిన రెండు ఇళ్ళలో చోరీ

**- బంగారు గొలుసు,15తులాల వెండి గొలుసులు అపహారణ**

**సూర్య గంభీరావుపేట**



తాళం వేసి ఉన్న రెండు ఇళ్లలోకి దొంగలు చోరబడి చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామనికి చెందిన పోషవేణి లక్ష్మి కుటుంబంతో సహా 3నెలల నుండి హైదరాబాదులో వాచ్మెన్ ఉద్యోగం చేస్తూ జీవిస్తున్నారు. ఇల్లు ఖాళీగా ఉండడంతో గ్రామానికి చెందిన వేరే వ్యక్తికి ఇల్లు కిరాయికి ఇచ్చారు.ఒక గదిలో ఇంటి యజమానికి సంబంధించిన వస్తువులను భద్రపరిచారు. ఇంట్లో కిరాయికి ఉంటున్న మహిళా బుధవారం రోజున పక్క ఇంట్లో రాత్రి సమయంలో నిద్రించి ఉదయం వచ్చేసరికి తాళం పగలగొట్టి ఉండటంతో ఇంటి యజమానికి సమాచారం ఇవ్వడంతో వచ్చి చూసేసరికి బీరువా తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న అద్దతులం బంగారు గొలుసు, 15 తులాల వెండి పట్టగొలుసులు వాటి విలువ సుమారు రూ. 18750 గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు.గ్రామానికి చెందిన పాతూరి మల్లారెడ్డి కుటుంబంతో కలిసి బంధువుల శుభకార్యం ఉండగా మంగళవారం రోజున ఇంటికి తాళం వేసి వెళ్లారు. గురువారం రోజున ఇంటి పక్క వారు తాళం పగలగొట్టి ఉన్నదని సమాచారం ఇవ్వడంతో ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో ఉన్న రెండు బీరువాలు పగలగొట్టి వస్తువులు చీరలు, చిందరవందర చేశారు. విలువైన వస్తువులు ఏమి పోలేదన్నారు.బాధితులు పోషవేణి లక్ష్మి, పాతూరి మల్లారెడ్డిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివకుమార్ తెలిపారు.

## నవంబర్ 3న ధర్మ సమాజ్ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

**సూర్య సిరిసిల్ల టౌన్**



నవంబర్ 3న హైదరాబాదులో జరిగే ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముదిరించిన కరపత్రాన్ని సిరిసిల్లలో బిఎస్పి నాయకులు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో ధర్మ సమాజ్ పార్టీ స్థాపించి మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నవంబర్ 3న హైదరాబాదులోని కెబిఆర్ గార్డెన్ లో జరిగే మహాసమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముద్రించిన కరపత్రాన్ని సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు.90% బీసీ,ఎస్సీ,ఎస్టీ పీడిత ప్రజానీకం కోసం వారి ఆత్మగౌరవం అధికారం కోసం అగ్రవర్ణాల భూస్వామ్య రాజకీయ వ్యవస్థ పై యుద్ధం చేయడానికి ధర్మసమాజ్ పార్టీ స్థాపించడం జరిగిందని తెలిపారు.నవంబర్ 3న హైదరాబాదులో జరిగే ప్రథమ ప్లీనరీకి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాష్ట్ర ఇన్చార్జి చిలివేరు శ్రీకాంత్ మహారాజ్,గడ్డం హరీష్ గౌడ్ మహారాజ్,జిల్లా ప్రచార కమిటీ సభ్యులు ఎడపల్లి బాబు మహారాజ్,ఉల్లెందుల అరుణ్ మహారాజ్,కేసుగాని పరమేశ్వరి మహారాణి, బడే అమర్ మహారాజ్, కవ్వంపల్లి గోవర్ధన్ మహారాజ్, కురుమ సురేష్ మహారాజ్,కుడుకల మధు మహారాజ్,ప్రవీణ్ మహారాజ్,తాళ్ల పెల్లి మహేష్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవం

**- ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్**

**సూర్య. ఇల్లంతకుంట**



పోలీస్ అమరవీరుల స్మారకార్థంకై ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో ఎస్సై ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పోలీస్ అమరవీరుల స్మారకార్థంలో భాగంగా పోలీస్ స్టేషన్ యొక్క విధులు, ఆయుధాలు, రిసెప్షన్, పోలీస్ల విధులపై అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎలా 100 డయల్ పని చేస్తదో వివరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై, హెడ్ కానిస్టేబుల్స్, పోలీస్ కానిస్టేబుళ్ళు, విద్యార్థులు వున్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే "రసమయి" పరామర్శ.

**సూర్య.ఇల్లంతకుంట**



మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన ఎర్రవెల్లి కొమురయ్య, చిలువేరు సంజీవరెడ్డి, నాయిని వంశీ, కర్ల ఎల్లవ్వలు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగాబాధిత కుటుంబాలను మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు.బీఆర్ఎస్ నాయకుడు వల్లంపట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పండుగ భాస్కర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ రవిందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ-వెంకటనర్సింహా రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జంగిటి రమేష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో గురువారం మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పొగాకు, గుట్కా, గుడుంబా గంజాయి తదితర పదార్థాల కు అలవాటు పడితే అనారోగ్యాలకు గురవుతామని విద్యార్థులకు వివరించారు. ఇంటిలో ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసైతే వారికి ఈ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మీ ఇంటిళ్లపాదికి తెలియచేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీనివాసు,మహేందర్, పీహెచ్ న్ భాగ్యలక్ష్మి ఏఎన్ఎం సరోజన, ఆశాలు శారద, మౌనిక, భూలక్ష్మి, సరోజన పాల్గొన్నారు.

## పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలంలో పలు పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని మండల విద్యాధికారి నాగభూషణంకు తుంగూర్ గ్రామ యువసేన సభ్యులు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో తుంగూర్ గ్రామ యువసేన సభ్యులు నూర వినోద్, చెక్కపెల్లి సంజీవ్, పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షుడు వివేకానంద కలికోట రాజయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. అంత్యక్రియలు గ్రామంలో జరిగాయి. గత కొన్ని సంవత్సరాలుగా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా పని చేస్తూ అందరి మన్ననలు పొందారు. ఆయన మృతి పట్ల మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, మాజీ వార్డ్ మెంబర్ బొంగరాల రవి, సంఘం నాయకులు కలికోట భూమయ్య, కలికోట రమేష్, కమిటీ సభ్యులు, కుల సభ్యులు తమ సంతాపాన్ని వెలిబుచ్చారు.

## కాంగ్రెస్‌లో కష్టపడ్డ వారికి గుర్తింపు

**- గ్రంథాలయ ఛైర్మన్ అన్నయ్య గౌడ్**

**సూర్య,పెద్దపల్లి**



కాంగ్రెస్ పార్టీ కోసం అంకిత భావంతో పని చేసే వారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు.గురువారం పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు గ్రంథాలయ ఛైర్మన్ అన్నయ్య గౌడ్ ను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండారి సునీల్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు గంగుల సంతోష్, గౌడ సంఘం నాయకులు పడాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు. జిల్లా గ్రంథాల ఛైర్మన్‌గా అన్నయ్య గౌడ్ నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్‌కు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ నెల 30న ముల్కలపల్లి లో పౌర హక్కుల దినోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ముల్కలపల్లి గ్రామము ఎస్సీ కాలనీలో ఈ నెల 30న ఉదయం 11 గంటలకు షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల జాతులపై అంటరానితనం నిర్మూలన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ వాసంతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో షెడ్యూల్డ్ తెగల జాతులపై గ్రామంలో అంటరానితనం, దేవాలయంలోనికి ప్రవేశం, హెూటల్ లలో రెండు గ్లాసుల పద్ధతి, ప్రభుత్వ కుళాయిల వద్ద ఏవేని అస్పృశ్యత మొదలగు, వాటిని నిర్మూలించుటకు పౌర హక్కుల దినోత్సవం జరుపబడునని తెలియజేశారు.

## లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ భారీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ భారీ, ప్రధాన కార్యదర్శిగా సోమిశెట్టి తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా బి. అజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా ఎండి జహంగీర్, కోశాధికారిగా ఎండి అఫ్జల్ ఎన్నికయ్యారు. ఈనెల 18 నుండి 20 వరకూ నిర్వహించిన నామినేషన్ ప్రక్రియలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పదవికి ఒకరు చొప్పున బరిలో నిలవడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన వారిని అసోసియేషన్ సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భారీ, తిరుపతి మాట్లాడుతూ లారీ ఓనర్స్ సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## రెవెన్యూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రెవెన్యూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పెద్దపల్లి జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. రామగిరి తహసీల్దార్ కార్యాలయంను గురువారం ఆయన తనిఖీ చేశారు. మండలంలో బుధవారం పేట గ్రామం సింగరేణి భూసేక రణ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ధరణి లో పెండింగ్ ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మీ సేవ ద్వారా జారీ చేయు ధృవీకరణ పత్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించి క్లియర్ చేయాలన్నారు. జాతీయ రహ దారి భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఇతర సమస్యల పై సమావేశం నిర్వహించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశములో తహసీల్దార్ బోర్కరి రామచందర్ రావు, ఎంపీడీఓ బద్రి.శైలాజ రాణి, డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంభట్ల మానస, ఆర్ఐ లు కే. మహేష్,పోనగంటి సంపత్, రెవెల్లి నిహారిక, సర్వేయర్ నాగండ్ల రాధిక, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

**- అభివృద్ధి పనుల నిర్మాణానికి రూ 115.95 కోట్లు మంజూరు - మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి జరుగుతుందని, అభివృద్ధి అంటే కాంగ్రెస్ పాలనేనని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నియోజకవర్గానికి వందలాది కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తున్నారని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే విజయ రమణారావు, అందుకు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞత సమావేశం ఏర్పాటు చేసి స్వీట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్‌తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంత వాసిగా, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే భావనతో ఎమ్మెల్యే విజయరమణారావు వందలాది కోట్ల నిధులను మంజూరు చేస్తున్నారని కొనియాడారు. మానేరు నదిపై రూపు నారాయణపేట నుండి విలాసాగర్ వెళ్లడానికి వంతెన నిర్మాణానికి రూ 80 కోట్లు, ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయం నుండి పోచంపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి రూ 10.95 కోట్లు, అదేవిధంగా పోత్కపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ 25 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం అభినందనీయమన్నారు. రూపు నారాయణపేట వంతెన నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజలకు సుమారు 12 కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు. జమ్మికుంట, హైదరాబాద్, వరంగల్ తదితర పట్టణాలకు వెళ్లే ప్రజలకు, విద్యార్థులకు, ఆసుపత్రికి వెళ్లే వారికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని దూరంతో పాటు భారం తగ్గుతుందని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేస్తున్నారన్నారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లు ,బిటి రోడ్లు, రెండు వరుసల రహదారులు మంజూరు చేసి వాటి నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో పందిళ్ళ ప్రాంత గ్రామస్తులు అభివృద్ధిపై ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకుపోగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు కేటాయించినందులకు ఎమ్మెల్యే విజయ రమణారావుకు, మంత్రి శ్రీధర్ బాబుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులను గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, మాజీ ఎంపీపీ బాలే మల్లేశ్వరి సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, నాయకులు, రావి సదానందం, అటికం శంకర్ గౌడ్, రామిడి తిరుపతిరెడ్డి,మదాసి సతీష్, దాసరి స్వామి, శివరామకృష్ణ, ఇల్లందుల రమేష్ గౌడ్, చిలుముల మల్లేష్, పెరుగు రాజు, పోతర వేన ఉదయ్ కుమార్, బూది రాజు, జంగిటి తిరుపతి, ఆవుల రాములు, రవి, శ్రీనివాస్,గ్రామస్థులు ఆయా గ్రామాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం పైసా ఖర్చు లేకుండా ఉచిత ఇసుకను సప్లై చేయాలే

**- ప్రతిపక్షంలో మాట్లాడిన మాటలు మంత్రికి గుర్తుకు లేవా**
**- స్థానిక అవసరాలకు ఉచిత ఇసుక పాలసీని అమలు చేయాలే**
**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**సూర్య మంథని**

మంథని నియోజకవర్గంలో పైసా ఖర్చు లేకుండా పేద వర్గాలకు ఉచిత ఇసుకను సప్లై చేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు, గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు సాండ్ టాక్సీ లేకుండా ఉచిత ఇసుక పాలసీని అమలు చేయాలంటూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే పేద వర్గాల కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారని, పేదలు ఇండ్లు కట్టుకోవడానికి ఉచితంగా ఇసుకను అందించేలా నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యేకు ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచారని, మంథని ఎమ్మెల్యేకు ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచారని, అయితే పెద్దపల్లి ఎమ్మెల్యేకు ఉన్న ఆలోచన, ఆరాటం మంథని ఎమ్మెల్యే కు ఎందుకు రావడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆనాడు తాత ముత్తాతల ఆస్తి అయిన ఇసుకను అక్రమంగా తరలించుకుపోతున్నారని మాట్లన ఎమ్మెల్యే ఈనాడు ఇసుక లారీలకు లారీలు తరలిపోతున్నా ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు మాట్లాడిన మాటలు అధికారపక్షంలోకి వచ్చాక మర్చిపోయారా అని ఆయన ఎద్దేవా చేశారు. ఆనాడు దోచుకుపోతున్నారని గగ్గోలు పెట్టిన మంత్రి ఈనాడు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. పెద్దపల్లిలో స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుకను ఇస్తుంటే పక్కనే ఉన్న మంథనిలో సాండ్ టాక్స్ ఎందుకు అమలు చేస్తున్నారని, అంటే ఎమ్మెల్యే స్థాయి వాళ్లు మాత్రమే ప్రజల గురించి ఆలోచన చేస్తారని, ఎమ్మెల్యేకంటే పైస్థాయిలో ఉన్నవాళ్లకు ప్రజల గురించి అవసరం లేదా అని ఆయన అన్నారు. ఎమ్మెల్యే, ఆయన కుటుంబం స్థానికంగా ఉంటే పేద వర్గాలకు స్థానిక అవసరాల గురించి తెలిసేదని, కానీ మంథని ఎమ్మెల్యే కుటుంబం ఇక్కడ ఉండరని, ఈ ప్రాంత ప్రజలపై వాళ్లకు ప్రేమ లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే కళ్లు తెరిచి పేద వర్గాల గురించి ఆలోచన చేయాలని, స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుకను అందించేలా చర్యలు తీసుకోవాలని, సాండ్ టాక్స్‌ను రద్దు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఏగోళం శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, పూదరి సత్యనారాయణ గౌడ్, శంకేసి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాలు ఇప్పించండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లాలోని వీరభద్రీయ కుల బాంధవులకు అందరికీ ఇందిరమ్మ గృహాలు మరియు ఇతరత్రా ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పెద్దపల్లి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా గుండారం, ధర్మారం, పెద్దపల్లి జిల్లాలోని వీరభద్రియ కులస్తులకు కుల గణన, బిసిలోన్లు అలాగే తమ పిల్లల చదువుల గురించి ఇందిరమ్మ గృహాల గురించి తమ కులాన్ని పరిగణలోకి తీసుకొని అందజేయాలని వారు ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే పథకాలు వచ్చేలా చూసానని అలాగే ఈ నవంబర్ ఒకటో తేదీన కరీంనగర్‌లో బీసీ కమిషనర్ రావడం జరుగుతుందని మీరంతా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వీరభద్రయ్య, జిల్లా నాయకులు మల్యాల వీరయ్య, కడారి ఎల్లేష్, కడారి రవి, బాణాల వేణు, దివిటి తిరుపతి, శ్రీనివాస్, మల్యాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీలకు శ్రీ చైతన్య డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని శ్రీ చైతన్య డిఫెన్స్ అలాగే స్పోర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు ఎస్.జి.ఎఫ్ వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు శ్రీ చైతన్య డిఫెన్స్ అలాగే స్పోర్ట్స్ అకాడమీ ప్రిన్సిపల్ శ్యామ్ సుందర్ రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి,డైరెక్టర్ నరేందర్ రెడ్డి, జూనియర్ కళాశాలల డీన్ జగన్మోహన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో జాతీయ అలాగే అంతర్జాతీయ స్థాయిలో విజయాలు పొందాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అకాడమీ పి.డి మహిపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పి శ్రీనివాస్, కోచ్ శివ రామకృష్ణ పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

**- విద్యాధికారి జనార్దన్ రావు**



**సూర్య చిగురుమామిడి**

మండలంలోని సుందరగిరి ఉన్నత పాఠశాలలో సందర్శించారు. విద్యార్థులందరినీ యూనిఫాము మధ్యాహ్న భోజనం మరియు SA-1 పరీక్ష నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులందరినీ సమావేశపరిచి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న TED ఎడ్యుకేషనల్ ప్రోగ్రాంలో భాగంగా మోడల్ స్కూల్ చిగురుమామిడి ఇంగ్లీష్ పిజిటి ద్వారా మొదట పిల్లలందర్నీ ఆంగ్లంలో ఉన్నటువంటి స్థాయిని పరిశీలించి, తరువాత పిజిటి SD ఇ ర్షద్ అలీ లిజనింగ్, స్పీకింగ్, రీడింగ్, రైటింగ్ ఒకాబులరీ మరియు ఎక్స్ప్రెషన్స్ ప్రాముఖ్యతను వివరించారు. మరియు ఆంగ్ల భాషలో తనకు తానుగా మాట్లాడడానికి తప్పనిసరిగా ప్రయత్నించాలని, ఇంగ్లీష్ భాష యొక్క ప్రాముఖ్యతను ఏ రాష్ట్రం వెళ్లిన,ఏ దేశం వెళ్లిన మాతృభాషతో పాటుగా మెరుగుపరుచుకున్నట్లయితే అన్ని విషయాలలో నిష్ణాతుడిగా మారే అవకాశం ఉంటుందని తెలియజేశారు. నేటి కార్యక్రమంలో అందరు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. డీఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ తాము అడాప్ట్ చేసుకున్న విద్యార్థులందరూ తప్పనిసరిగా భాషా నైపుణ్యాన్ని సాధించాలని, ఇంగ్లీష్ భాష మాట్లాడేటప్పుడు తడబడకుండా, బెరుకు లేకుండా ఇంగ్లీష్ మాట్లాడడానికి ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వి పావని, ఇతర ఉపాధ్యాయులు, సీఆర్పీలు, అందరూ పాల్గొనారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కాంగ్రెస్ సైనికులు పని చేయాలి

**- ఎంసీసీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**



**సూర్య, చొప్పదండి**

మార్చి నెలలో జరగబోవు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పట్టభద్రులను స్వయంగా కలిసి ప్రజా ప్రభుత్వ పథకాలను, సిద్ధాంతాలను వివరించాలన్నారు. అలాగే వారిని ఓటరు నమోదుగా చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఓటరు నమోదుకు నవంబర్ 6వ తేదీ వరకు గడువు ఉన్నందున అందరినీ సమన్వయం చేసుకుంటూ మండలంలో అత్యధికంగా ఓటర్లను నమోదు చేయడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థికి మద్దతు తెలపడంతో పాటు గెలుపు కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటి స్వరూప,పెరుమాళ్ళ గంగయ్య గౌడ్, ముద్దసాని రంగన్న,గుర్రం రాజేందర్ రెడ్డి,గుర్రం రమేష్,మండల కాంగ్రెస్ నేతలు, పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు గొడ్డలి పెట్టు

**సూర్య, హుజురాబాద్**



వర్గీకరణ విషయంలో రాష్ట్రాల పరిధిలో చేసుకోవాలని ఇచ్చిన గైడ్ లైన్స్ అంబేద్కర్ ఆశయాలకు గొడ్డలి పెట్టని పలువురు మాల మహానాడు నాయకులు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో మాల మహానాడు నాయకులు ఈనెల 25న ప్రారంభమయ్యే మాలల మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మేడి అంజయ్య, వెన్న రాజులు మాట్లాడుతూ దళితులను రాజ్యాధికారానికి దూరం చేయాలన్న కుట్రతో ఓటు బ్యాంకు రాజకీయాలకు తెరలేపి రాజకీయ పార్టీలను, ప్రభుత్వాలను ఒక వర్గం వారు పనిగట్టుకుని దళిత సమాజాన్ని తప్పుతోవ పట్టిస్తూ పబ్బం గడుపుకుంటు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నారని అన్నారు. వర్గీకరణ వల్ల మాలలకు జరుగుతున్న అన్యాయాలను తక్షణమే నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ మాలల మహా పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సీనియర్ నాయకులు సొల్లు బాబు, తొగరు స్వామి, పసుల స్వామి, కోడం నర్సింగం, కర్రె తిరుపతి, జూపాక నరసింహం, బందెల హరీష్, సొల్లు దశరథం, జూపాక శ్రీనివాస్, పిట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాలి

**సూర్య మల్యాల**

కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉపాధ్యాయులు యువత ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు కోరారు. మల్యాల మండలం కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రభుత్వంతో మాట్లాడి ప్రవేట్ టీచర్లకు మూడు నెలలు రూ.2500తో పాటు 25 కేజీల బియ్యం ఇప్పించానని అన్నారు కరీంనగర్ నిజామాబాద్ మెదక్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మ మండలఅధ్యక్షులు పోకల నరేష్ టీచర్ లు కిషన్ రావు దయాకర్ గంగాధర్ అనిల్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సాధనలో ముందుంటా

## - పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**సూర్య జమ్మికుంట**



నిరుద్యోగుల ఉద్యోగుల పట్టపద్రుల ఉన్న సమస్యల సాధనలో తనను గెలిపిస్తే ముందు ఉంటానని కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల పట్టపద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణం లోని కాకతీయ, లోటస్ పాండ్, జి ఎస్ ఆర్, గౌతమి పాఠశాలలో ఆయన పట్టభద్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పట్టభద్రులంతా నవంబర్ ఆరవ తేదీలోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాలోని పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. 22 సంవత్స రాలుగా తస్మా సంస్థ ఫౌండర్ సభ్యుడిగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించడంలో ముందున్నట్లు ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కరోనా సమయంలో నెలకు 25 కిలోల సన్నబియ్యం 2000 రూపాయలు అప్పుడున్న ప్రభుత్వ పెద్దలను ఒప్పించి రాష్ట్రంలోని 1,82,000 మంది ప్రవేటు ఉపాధ్యాయులకు అందించేలా కృషి చేశానని అన్నారు. ఇంతే కాకుండా ప్రభుత్వం వసూలు చేస్తున్న విద్యా సెస్సు ఇప్పటి వరకే కేంద్ర ప్రభుత్వ వద్ద కోట్లాది రూపాయలు వృధాగా ఉందని, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు 10 లక్షల బీమా కోసం, పదిలక్షల ఆరోగ్య సంరక్షణ కోసం ఆ నిధులను ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయుల తరఫున మాట్లాడే గళం గా ఉండడానికి తాను ముందుకు వచ్చానని అన్నారు. నిరుద్యోగులకు కూడా అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వాలు వాటిని అమలు చేయడంలో మరిచిపోతున్నాయని పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే ప్రభుత్వం నుండి వాటిని వచ్చేలా ఒత్తిడి తీసుకొని వస్తానని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పైన వారి ఎమ్మెల్సీలు ఉండి పోరాటం చేస్తారని ప్రైవేటు ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలపై అవగాహన ఉన్న తనలాంటివారు పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ముందుండి పోరాటం చేస్తానని అన్నారు. తాను పోటీలో ఉన్నది ఉన్న ఆస్తులను కాపాడుకోవడానికి కాదని, నిజాయితీగా తన వాళ్లకు సేవ చేయడానికి ముందుకు వచ్చానని అన్నారు. 22 సంవత్స రాలుగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలపై పోరాటం చేశానని అన్నారు. ఇంతే కాకుండా ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్య లపై పోరాటం చేసిన విషయం అందరికీ విధితమే అని అన్నారు. తాను ఇండిపెండెంట్ గా పోటీలో ఉన్నట్లు తనకు అన్ని విద్యార్థి సంఘాల, రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల, స్వచ్ఛంద సంస్థల మద్దతు ఉందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకో వడమే కాకుండా తమకు తెలిసిన పట్టభద్రుడు కూడా ఓటర్లుగా నమోదు చేయించాలని అలాగే మీ సమస్యలపై పోరాటం చేసే మీ వెన్నంటి ఉండే యాదగిరి శేఖర్ రావుకు మొదటి ప్రాధా న్యత ఓటును వేసి గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రావుతో పాటు, జమ్మికుంట కాకతీయ విద్యాసంస్థల అధినేత సుధాకర్ రావు, ట్రస్మా నాయకులు సంపత్ రావు, ప్రతాపరెడ్డి, మల్లారెడ్డి, వకులా భరణం వెంకటేశ్వర్లు, కోమల్ రెడ్డి, కృష్ణారెడ్డి, బత్తుల రాజ్ కుమార్, కోటేశ్వర్, మాడిశెట్టి ప్రసాద్, కిరణ్ కుమార్, పాల్గొన్నారు.

## తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు జిల్లాల పోలీసు అధికారుల సమావేశం

**- సమావేశానికి హాజరైన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని**



త్వరలో జరగబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన సరిహద్దు జిల్లాల పోలీసు ఉన్నతాధికారుల సమావేశం గురువారం మహారాష్ట్రలోని గడ్చిరోలి ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జరిగింది. గడ్చిరోలి డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అంకిత్ గోయల్ ఆధ్వర్యంలో జరిగిన ఇట్టి సమావేశానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అధ్యక్షత వహించి, రాబోయే ఎన్నికలకు దృష్ట్యా మావోయిస్టుల కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత సమాచారాన్ని పరస్పరం చేరవేర్చుకోవాలని నిర్ణయించారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా తెలంగాణ సరిహద్దు జిల్లాలకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు గడ్చిరోలికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. ఇందుకోసం రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపడుతూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని మూడు రాష్ట్రల పోలీసులు ఒకరినొకరు చేర వేసుకోవాలని అప్పుడే మావోయిస్టు కదలికలను పూర్తిగా అరికట్ట వచ్చని పలువురు అధికారులు చెప్పారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాల సరిహద్దులో ఉన్న సమస్యాత్మకమైన గ్రామల పై ప్రత్యేక దృష్టి సారించాలని, నాన్ బెయిలబుల్ వారెంట్స్‌ల విషయంలో మూడు రాష్ట్రాల పోలీసులు సహకరించుకోవాలని, మహారాష్ట్ర ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని సరిహద్దుల వద్ద భద్రతా చర్యలు పటిష్టంగా ఏర్పాటు చేయాలని సమావేశంలో పాల్గొన్న అధికారులు సూచించారు. నేరాల కట్టడి, కేసుల పరిష్కారంలో ఒకరికొకరు సహకరించుకుందామని ఈ సందర్భంగా అధికారులు తీర్మానం చేసుకున్నారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

**- ఏపీఏ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణిలో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్ లకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులను ఇటీవల జారీ చేయడం జరిగింది. అందులో 31 మంది అభ్యర్థులకు మరియు సింగరేణి సంస్థ లో విధులు నిర్వహిస్తూ వివిధ కారణాలతో డిస్మిస్ అయి, తిరిగి బదిలీ వర్కర్లుగా నియమితులైన 11 మందికి స్థానిక ఎం.వి.టి.సి.లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, అట్టి అభ్యర్థులతో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు గురువారం సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టమని, సంస్థ ఇచ్చేటటువంటి శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, ఉద్యోగంలో చేరిన తర్వాత క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని అన్నారు. అంతేకాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రతతో విధులు నిర్వహించాలని, ఎం.వి.టీ.సి శిక్షణ పూర్తయిన వెంటనే ఇచ్చిన గడువులోపు విధుల్లో చేరాలని అన్నారు. సింగరేణి సంస్థ లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించడానికి ప్రస్తుతం చాలా అవకాశాలు ఉన్నందున, దానిని సద్వినియోగం చేసుకొని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసమే కాకుండా వారి కుటుంబ సభ్యుల కోసం కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. కావున ప్రతి ఉద్యోగి సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం బి.సత్యనారాయణ, ఎంవిటిసి మేనేజర్ మల్లన్న, డిఎస్ఇ శ్రీనివాస్, బోధకుడు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ ర్యాంకర్ కు అర్. ఎం.పి. ల ఘన సన్మానం

**సూర్య-కోరుట్ల రూరల్**



ఇటీవల సివిల్స్‌లో సత్తా చాటిన కోరుట్ల నియోజకవర్గం ఐలాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు శివ మారుతీ రెడ్డి ఆల్ ఇండియా సివిల్స్‌లో 132 వ ర్యాంక్ సాధించి మన కోరుట్ల పట్టణ ఖ్యాతిని పెంచిన ఆయనకు గురువారం ఐలాపూర్ గ్రామంలోని వారి స్వగృహం లో కోరుట్ల పట్టణ అర్. యం.పి పి.ఎం.పీ అసోసియేషన్ తరఫున సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అర్. యం.పి పి.ఎం.పీ అసోసియేషన్ అధ్యక్షులు సంద శ్రీపతి మాట్లాడుతూ ఆల్ ఇండియా సివిల్స్ లో రెండవ ప్రయత్నం లో 132 వ ర్యాంకు సాధించిన శివ మారుతి రెడ్డిని అభినందించారు.వారికి ఒరిస్సాలో పోస్టింగ్ రావడం చాలా గర్వ కారణం అని అన్నారు.గ్రామీణ యువత వీరిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కార్యదర్శి కొక్కుల శ్రీనివాస్, కోశాధికారి సూర్యప్రకాష్, రామ్ మోహన్, శంకర్, నజీబ్ ఉల్లా, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన జెడ్పి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా ప్రజా పరిషత్ కింద మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంజూరైన పనులపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరై పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు, ఇంకా ప్రారంభం కానీ అభివృద్ధి పనులను వెంటనే గ్రౌండ్ చేస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రాంట్స్ లో మంజూరు చేసిన పనులలో ఏదైనా అనవసరపు పనులు ఉంటే మండల స్థాయి సమావేశం నిర్వహించి ఆ పనిని మార్పులు చేసుకోవాలని, అందుబాటులోని నిధులను ఎక్కడా వృధా కాకుండా పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు జిల్లా స్థాయి అధికారులు పంచాయతీ రాజ్, వాటర్ సప్లై ఇ ఈ లు పాల్గొన్నారు.

## నవంబర్ 1 న బీసీ కమిషన్ బృందం రాక

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం నవంబర్ 1 న ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు రానుందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు, ఉమ్మడి జిల్లాలకు సంబంధించి నవంబర్ 1 న కరీంనగర్ లోని కలెక్టరేట్ లో ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని సభ్యులు బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. తమ తమ అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలను నిర్దేశిత నమూనాలో తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఆరు సెట్లలో ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్‌కు నివేదించవచ్చని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## పట్టణంలోని టిఫిన్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు

**సూర్య-కోరుట్ల**



మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని పలు టిఫిన్ సెంటర్స్, బిర్యానీ సెంటర్, స్వీట్ హౌస్ అండ్ బేకరీలలో గురువారం మున్సిపల్ అధికారులుఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను స్వాధీన పరుచుకొని, వాళ్లు వినియోగించు నూనె, పాత్రలు క్లీన్‌గా ఉంచనందుకుగాను వాటిని పరిశీలించి సుమారుగా12500/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, జగదీశ్వర్, జవాన్లు చిట్యాల రమేష్, చిట్యాల రాజ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను పూర్తిస్థాయిలో నిషేధించాలని, టిఫిన్ సెంటర్, బిర్యాని సెంటర్, స్వీట్ హౌస్ అండ్ బేకరీలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపినారు. దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు వాటిని సీజ్ చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మంథని పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**సూర్య మంథని**




పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా మంథని పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రాజు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోదావరిఖని ఏసిపి మడత రమేష్ హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, యువతకు, పుర ప్రముఖులకు పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాలు వాటి పనితీరు, మరియు వివిధ పరికరాలు వాటి ఉపయోగం గురించి ఏసీపి రమేష్ తెలియజేశారు. పోలీసులు అమలు చేస్తున్న 100 డైల్, హ్యాక్ ఐ,సైబర్ క్రైమ్ మరియు ఇతర విషయాల గురించి పలువురికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మంథని ఎస్ఐ డి రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్వెన్షన్ డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి

## -సింగరేణి ట్రాన్స్ పోర్ట్ జిఎంకు సిఐటియు విజ్ఞప్తి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బల్గూరి మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఐటియు ప్రతినిధి బృందం ట్రాన్స్ పోర్ట్ జిఎం బి. సీతారామయ్య ని కలిసి వినతి పత్రం అందచేశారు. సింగరేణిలో సుమారు 2000 మంది కన్వేయన్స్ డ్రైవర్లు పనిచేస్తున్నారని, వారికి గతం నుంచి కనీస వేతనాలను అమలు చేయడం లేదని అన్నారు. ఇప్పుడు సిఎంపిఎఫ్ కటింగ్ పేరుతో ఒనర్ వాటాను కూడా డ్రైవర్ జీతంలో చూపిస్తూ అసలే తక్కువగా వున్న వేతనాలను మరింతగా తగ్గిస్తున్నారని, సింగరేణి యాజమాన్యం టెండర్లో డ్రైవర్లకు చెల్లిస్తున్న వేతనాలు డ్రైవర్లకు చేరడం లేదని అన్నారు. సింగరేణి యాజమాన్యం సిఎంపిఎఫ్ కటింగ్ పోను, బోనస్ కలిపి 30 రోజులకు 12 గంటల వాహనాలకు రూ.29,506/-లు చెల్లిస్తుంటే కాంట్రాక్టర్లు డ్రైవర్లకు కేవలం రూ. 13,000/-ల నుండి రూ.14,000/-లు మాత్రమే చెల్లిస్తున్నారని అన్నారు. 8 గంటల వాహనాలకు నెలకు రూ.19,670/ -లు చెల్లిస్తుంటే డ్రైవర్లకు కేవలం రూ.11,000/-ల నుండి రూ.13,000/-లు మాత్రమే చెల్లిస్తున్నారని, ఒక్కొక్క డ్రైవర్ కు నెలకు రూ.9 నుండి 16



వేలు తక్కువగా చెల్లిస్తున్నారని తెలిపారు. వేతనాలు గురించి అడిగితే ఉద్యోగంలో నుండి తొలగిస్తున్నారని, సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 7వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని మరియు జీతం చిట్టీలు ఇవ్వాలని సింగరేణి జనరల్ మేనేజర్ (పర్సనల్) ఆదేశాలు ఇచ్చి ఉన్నారని తెలిపారు. ఈ ఆదేశాలు కన్వేయన్స్ డ్రైవర్లకు అమలు కావడం లేదని, ప్రతి నెల వేతనాలు బిల్లులు వచ్చాక 20 నుంచి 30 వ తేదీ వరకు చెల్లిస్తున్నారని అన్నారు. జీతం చిట్టీలు ఇవ్వడంలేదని, కన్వెన్షన్ డ్రైవర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని సిఐటియు విజ్ఞప్తి చేస్తున్నారని అన్నారు. కన్వేయన్స్ డ్రైవర్ల అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, సింగరేణి చెల్లిస్తున్న వేతనాలు పూర్తిగా కన్వేయన్స్ డ్రైవర్లకు ఇప్పించాలని అన్నారు. డ్రైవర్ వేతనం డ్రైవర్ కే చెల్లించాలని, వేతనాలను ప్రతి నెల 7 వ తేదీ లోపు చెల్లించాలని, జీతం చిట్టీలు ఇవ్వాలని, డ్రైవర్లకు తక్షణం సిఎంపిఎఫ్ నెంబర్లను వెంటనే ఇవ్వాలని, కన్వేయన్స్ డ్రైవర్ల సిఎంపిఎఫ్ కోసం, బిల్లు నుంచి 15 శాతం కట్ చేసిన డబ్బులను డ్రైవర్ల సిఎం పిఎఫ్ అకౌంట్ లో జమ చేయాలని కోరారు. ఐదు సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న డ్రైవర్లకు హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో, జిహెచ్ఎంసిలో చేసిన విధంగా వారికే వాహనాల టెండర్ ఇవ్వాలని, మాజీ సింగరేణి కార్మికుల పిల్లలకు, నిరుద్యోగులకు కూడా టెండర్లు ఇవ్వాలని, నిర్వాసితుల ఉపాధి కోసం ఇచ్చే టెండర్లను వ్యాపారంగా మార్చకుండా చర్యలు తీసుకోవాలని, బిల్లుల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని , బిల్లుల పై విచారణ జరిపించాలని కోరారు. తప్పుడు బిల్లులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని , ఆటోమొబైల్ రంగంలో పెరిగిన ధరలకు అనుగుణంగా యూనిట్ రేటు పెంచాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(సిఐటియు) తరపున డిమాండ్ చేశారు. వినతిపత్రం పై స్పందించిన ట్రాన్స్పోర్ట్ జిఎం డి. సీతారామయ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర కోశాధికారి సూరం ఐలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫీజురీయంబర్స్ మెంట్ వెంటనే చెల్లించాలి

### - బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్



**సూర్య చిగురు మామిడి**

చిగురుమామిడి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ ను వెంటనే విద్యార్థులకు చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. పెండింగ్లో ఉన్న రూ.3వేల కోట్ల ఫీజు రీయంబర్స్మెంట్లు విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. తక్షణమే విద్యార్థులకు న్యాయం చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేదొకటి చేసేది ఒకటని శ్రీనివాస్ విమర్శించారు.ఈ సమావేశంలో తాళ్లపల్లి రవీందర్ గౌడ్,చంద్రయ్య, రాజయ్య ఉన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యములో ప్రధాన మంత్రి ఇన్సూరెన్స్.



**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో చిగురు మామిడి బ్రాంచ్ యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి ఇన్సూరెన్స్, నూతనంగా అకౌంట్ ఓపెనింగ్ చేయడం జరిగింది. యూనియన్ బ్యాంక్ మేనేజర్ భాను ప్రకాష్, సబ్ మేనేజర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలోని బ్యాంక్ ఖాతా దారులు 70 సంవత్సరాలు లోపు వయసు వారందరూ సురక్ష బీమా పాలసీ, 50 సంవత్సరాల లోపు ఖాతా దారులు ప్రధాన మంత్రి జీవన జ్యోతి పాలసి చేసుకొని ఉండాలని అన్నారు, ఏదియైనా జరిగి ప్రమాదం జరిగినట్లయితే కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయలు అందజేయడం జరుగుతుంది అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు వడియాల సుధాకర్ రెడ్డి, బిజెపి మండల శాఖ అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ గుగ్గిల వేణుమాధవ్ కారోభార్ బింగి గణేష్, పంచాయితీ కార్యదర్శి బి సంపత్, కాంగ్రెస్ నాయకులు వంగర మల్లేశం, వి వొ ఏ ఘౌటు సుజాత, బింగి లక్ష్మీ నారాయణ గ్రామ ప్రజలు, యూనియన్ బ్యాంక్ ఖాతా దారులు, తదితరులు ఉన్నారు.

## చీటీ డబ్బులతో పారిపోయిన వ్యక్తి అరెస్ట్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణం, పరిసర గ్రామాల్లో అమాయక ప్రజల వద్ద చీటీల డబ్బులు తీసుకొని వారిని మోసం చేసి గత రెండు సంవత్సరల క్రితం జగిత్యాల నుండి పారిపోయిన గాండ్ల వెంకన్నను గురువారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు జగిత్యాల టౌన్ సిఐ వేణు గోపాల్ తెలిపారు. ఇతడు ఎలాంటి అనుమతి లేకుండా ఫైనాన్స్ పెట్టి, జగిత్యాల పట్టణం చుట్టూ పక్కల గ్రామాలలో డబ్బులు తీసుకుని పారిపోయినట్టు బాధితుల నుండి అందిన ఫిర్యాదు మేరకు 2023లో కేసు నమోదు చేయగా అప్పటి నుండి నిందితుడు పరారీలో ఉన్నాడన్నారు.

## కలకలం రేపిన చిన్నారి విక్రయం

### -పట్టణ సిఐ వీరప్రసాద్



**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో చిన్నారి విక్రయం సంఘటన కలకలం రేపింది. పట్టణ సిఐ వీరప్రసాద్ తెలిపిన వివరాలు మేరకు భిక్షాటన చేసే ఓ మహిళ తగిన మైకంలో 10 నెలల పాప మేఘనను మరో మహిళలకు విక్రయించి ఏమి తెలియదు అన్నట్లుగా బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. వివరాల్లో కెళితే ఎల్లారెడ్డిపేటకు చెందిన శ్యామల రవీందర్ దంపతులు గత కొంతకాలంగా వేములవాడలో నివాసం ఉంటూ రాజన్న ఆలయ పరిసరాలలో భిక్షాటన చేస్తూ జీవిస్తున్న జీవిస్తున్నారు. ఆ దంపతులకు ఐదుగురు సంతానం కావడంతో చిన్న పాపను విక్రయించాలని భార్యాభర్తలు నిర్ణయించుకొని ఈ విషయాన్ని గతంలో తమకు పరిచయం ఉన్న జగిత్యాల జిల్లా గోవింద్ పల్లెకు చెందిన లక్ష్మికి ఫోన్ చేసి వివరాలన్నీ తెలియజేశారు. దీంతో వేములవాడకు వచ్చిన లక్ష్మీతో పాటు శ్యామల-రవీందర్లు కుటుంబ సభ్యులు మంగళవారం తిప్పాపురంలో మద్యం సేవించి తాగిన మైకంలో ఆ చిన్నారి మేఘనను రూ. 90,000 లక్ష్మికి విక్రయించారు. అందుకు స్టాంప్ పేపర్ పై రాయించి ఇచ్చారు. తదుపరి తమ పాపను లక్ష్మీ అపరించిందని శ్యామల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు విచారణ చేపట్టడంతో తీగ లాగితే పూర్తి డొంకంతా కదిలింది. ఆ చిన్నారి మేఘనను తల్లి శ్యామలకు అప్పజెప్పి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ వీరప్రసాద్ పేర్కొన్నారు.

## బ్యాంకు పని మీద వచ్చి..మహిళా అదృశ్యం..



**సూర్య గంభీరావుపేట**

ఓ మహిళ అదృష్టమైన ఘటన గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. గంభీరావుపేట మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన జక్కుల సుమలత (34) ఈనెల 22న భర్త జక్కుల రాజుతో కలిసి మండల కేంద్రంలో గల ఎస్బిఐ బ్యాంకులో పని నిమిత్తం వచ్చారు. ఇక్కడికి వచ్చేసరికి ఎస్బిఐ బ్యాంకు బుక్ తీసుకురాక వేరే బ్యాంకు బుక్ తీసుకురావడంతో మళ్లీ తిరిగి వస్తానని చెప్పి సుమలత ను అక్కడే వదిలి దేశాయిపేట గ్రామానికి వెళ్లి వచ్చేసరికి తన భార్య సుమలత కనిపించక పోవడంతో ఆందోళన చెందాడు.బస్టాండ్, చుట్టూ పక్కల అంతటా వెతికిన సుమలత ఆచూకీ తెలియలేదు.అక్కడ నుండి వెళ్లిన మహిళా రాత్రి వరకు ఇంటికి రాలేదు. అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు, బంధువుల వద్దకు వెళ్లి వెతికిన ఆచూకీ లభించలేదు. సుమలత కోసం బంధువులు కూడా వెతుకుతున్నారు.దీంతో సుమలత భర్త జక్కుల రాజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

## పిల్లలకు స్వర్ణమృత ప్రాశన ఔషధ వితరణ

### - శ్రీ శ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతుల మీదుగా ప్రారంభం



**సూర్య చిగురుమామిడ**

చిగురుమామిడి శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి పీఠం ఆధ్వర్యంలో వికాస తరంగిణి సౌజన్యంతో చిన్నపిల్లల నుండి 16సంవత్సరాల పిల్లలకు స్వర్ణమృత ప్రాశన ఔషధ వితరణ కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమాన్ని శ్రీ శ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతులమీదుగా ప్రారంభించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మందు వినియోగించుకున్న వారికి జ్ఞాపకశక్తి,రోగనిరోధక శక్తి, మేధాశక్తి,మాటలు రాని పిల్లలకు మాటలు వచ్చేందుకు తోడ్పడుతుందని వారు పేర్కొన్నారు. ఈ మందు జి ఆర్ ఆయుర్వేదిక్ యూనివర్సిటీ ఆసుపత్రి నందు తయారు చేస్తు పంపించేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో తెరాల అమర్, సురేష్, బొల్లబత్తిని సంతోష్,ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## లావోస్ దేశంలో డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరుతో మోసం

### - ఒక్కొక్కరి నుండి 2 లక్షలు వసూలు చేసిన ఏజెంట్

### - ఎస్పీ ని ఆశ్రయించిన బాధితులు



**సూర్య జగిత్యాల**

లావోస్ దేశంలో డేటా ఎంట్రీ ఉద్యోగాలు ఇప్పిస్తానని జగిత్యాల జిల్లాకు చెందిన నలుగురు యువకుల నుండి డబ్బులు తీసుకుని మోసం చేశాడని బాధితులు గురువారం జిల్లా ఎస్పీని ఆశ్రయించారు. జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడ కు చెందిన మోహన్, రాయికల్ మండలం అల్లీపూర్ కు చెందిన ప్రవీణ్ కుమార్, మరో ఇద్దరు యువకులు వంశీ అనే ఏజెంట్ తమకు లావోస్ దేశంలో డేటా ఎంట్రీ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఒక్కొక్కరి వద్ద రూ 2 లక్షలు వసూలు చేసి లావోస్ కు పంపాడని, చైనా కు చెందిన మధ్యవర్తి కి నగదు అప్పగించామని తెలిపారు. పనితీరును బట్టి వేతనం పెరుగుతుందని నమ్మబలికిన ఏజెంట్ వంశీ నమ్మబలికాడని ఆరోపించారు. భోజనం కూడా లేక మూడు, నాలుగు రోజులు పస్తులు ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు ఆంధ్రకు చెందిన వ్యక్తి సహాయంతో అక్టోబర్ 7న హైదరాబాద్ చేరుకున్నామని తెలిపారు. లావోస్ పంపిన ఏజెంట్ ను నిలదీస్తే నేనేం చెయ్యాలని, డబ్బులు ఇవ్వనని మొండికేస్తున్నాడని వాపోయారు. గురువారం జగిత్యాల ఎస్పీని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. అనంతరం జిల్లా సైబర్ క్రైమ్ పోలీస్ కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు.

## సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టి

### - నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో భేటీ



**సూర్య వేములవాడ**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని సాగు నీటి ప్రాజెక్టులపై తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో సచివాలయంలోని వారి చాంబర్ లో ప్రభుత్వ విప్,శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ భేటీ అయ్యారు.వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు సాగు నీటి ప్రాజెక్టుల పనుల పురోగతి పై ఈ సమావేశంలో చర్చించారు. శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజ్ టూ ఫేస్ వన్ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు,కాంట్రాక్టర్ కు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా మల్రిపల్లి రిజర్వాయర్, కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ పనుల్లో వేగవంతం చేయాలని సూచించారు. ఇటీవల బడ్జెట్లో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు 325 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రుద్రంగి నాగారం చెరువు కాల్వపై రైతుల సౌకర్యార్థం బ్రిడ్జిల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని,కొనరావుపేట మండలంలోని లచ్చంపేట చెరువును రిజర్వాయర్ గా మార్చే ప్రక్రియను చేపట్టాలని అధికారులకు సూచించారు. స్టేజ్ టూ ఫేస్ టూ లో భాగంగా కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ కుడి ఎడమ కాల్వలకు సంబంధించి భూ సేకరణ వెంటనే చేపట్టి కాలువ పనులను ప్రారంభించవలసిందిగా అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. మల్కపేట రిజర్వాయర్ నుంచి ఎగువ మానేరు ప్యాకేజ్ 9 పనుల్లో వేగవంతం చేయాలని,మల్కపేట రిజర్వాయర్ లో రైతులకు సరిపడా నీటిని నింపాలని పేర్కొన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు సాగునీటి ప్రాజెక్టులను సందర్శించి పనుల్లో పురోగతిని తెలుసుకోవాలని సూచించారు. కాగా త్వరలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాజెక్ట్ సందర్శనలో భాగంగా వేములవాడ నియోజకవర్గంలోని పలు ప్రాజెక్టులను సందర్శిస్తానని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ సీజ్

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామంలో చింతల గట్టు సర్వే నంబర్ 179 నుండి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ లారీ, జెసిబి మిషన్ ను రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాను కుమార్ గురువారం రాత్రి సీజ్ చేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి

**సూర్య - మానకొండూర్ :**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి వారు అభివృద్ధి చెందాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని మానకొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని మానకొండూరు సొసైటీ ఆధ్వర్యంలో ముంజంపల్లి,మద్దికుంట,ఊటూరు సొసైటీ ఆధ్వర్యంలో లక్ష్మీపూర్, మహిళా గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో రంగపేట,పోచంపల్లి,కెల్లేడు, పచ్చునూర్, ఊటూరు,వెల్ది,వేగురుపల్లి గ్రామాలలో వరి ధాన్యం బస్తాలను తూకం వేసి కొనుగోళ్లను ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ధాన్యం తేమ శాతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సీఎం రేవంత్ రెడ్డి రైతుల



సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తరలించి మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి. 2320/- రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2300/- రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకొని మోసపోవద్దని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ.పి. డి.వి. శ్రీధర్,మానకొండూర్ సొసైటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు నల్ల గోవిందరెడ్డి, పంజాల శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి,ఊటూరు సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సతీష్,తహశీల్దార్ రాజేశ్వరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, మహిళ మండల అధ్యక్షురాలు దూలం దేవేంద్ర,నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి,చాలిగంటి సంపత్,రామిడి తిరుపతి,మడుపు ప్రేమ్ కుమార్,ఎడ్ల శ్రీధర్,డైరెక్టర్లు సాయిరి దేవయ్య,వాల అంజుత్ రావు, మాతంగి సహదేవ్, వందన రెడ్డి, బందేల మహేందర్, ఏపీఎం సంతోష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమం, స్వాదార్ హెూమ్ ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ వృద్ధుల,వికలాంగుల ఆశ్రమము, స్వాదార్ హెూమ్ ను సందర్శించారు. వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులు మరియు వికలాంగులతో కలిసి ముచ్చటించారు. వృద్ధులకు సరైన వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. స్వాదార్ హెూమ్ లో ఉన్న వారితో మాట్లాడుతూ యవ్వనంలో ఆకర్షణ కు లోనై దానిని ప్రేమగా భావించి కష్టపడి చదువిస్తున్న తల్లి తండ్రులను ఇబ్బందులకు గురిచేసి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు.విద్యార్థి దశలో ఎటువంటి లైంగిక వేధింపులకు గురైన కూడా తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా మిత్రులకు తెలియజేయాలని అలా తెలియజేయకుండా ఉంటే భవిష్యత్తులో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు.ఈ సందర్భంగా వృద్ధుల, వికలాంగుల ఆశ్రమంలో, స్వాధార్ హెూమ్ లో పండ్ల పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో వృద్ధాశ్రమము, స్వాధార్ హెూం సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలి

### -టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు వినతి

**సూర్య, హుజురాబాద్:(3)**



హుజురాబాద్ జర్నలిస్టులకు గత ప్రభుత్వం అందించిన నివేషణ స్థలాల సమస్యను పరిష్కరించాలని గురువారం టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. హైదారాబాద్ గాంధీభవన్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని సత్కరించారు. అనంతరం హుజురాబాద్ జర్నలిస్టులకు ఇచ్చిన నివేషణ స్థలాలకు సంబంధించి ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కో - కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరు సాయికృష్ణ లు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా హుజురాబాద్ లో పాత్రికేయులుగా కొనసాగుతున్న తమకు గత ప్రభుత్వం కేసీ క్యాంపులో నివేశన స్థలాలను అందజేసిందని, దీనికి సంబంధించి నెలకొన్న కోర్టు సమస్యను ఈ.ఎన్.సి సర్టిఫికెట్ అందించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరించాలని టిపిసిసి అధ్యక్షున్ని కోరినట్టు తెలిపారు. జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. దీనిపై టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించి జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అడక్ కమిటీ సభ్యులు పోతరాజు సంపత్, సభ్యులు తాటిపాముల దేవేందర్ లు ఉన్నారు.

## క్రిబ్కో ఆధ్వర్యంలో చాకుంట లో పశువైద్య శిబిరం

**సూర్య, చొప్పదండి**




క్రిబ్కో ఎరువుల కంపనీ ఆధ్వర్యం లో చొప్పదండి మండలం చాకుం టలో పశువుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి మాట్లాడుతూ ఎరువుల కంపెనీ అనగానే కేవలం వారి వ్యాపార లాభాలే కాకుండా సామాజిక సేవలో భాగంగా రైతుల సౌకర్యార్థం పశు వైద్య శిబిరం క్రిబ్కో కంపెనీ వారు నిర్వహించడం అభినందనీయం అన్నారు.ఈ సహకారం సంఘానికి ఎల్లవే ళలా ఉండాలని ఆయన క్రిబ్కో కంపెనీ వారిని కోరారు. క్రిభ్ కో స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ రామకృష్ణయ్య మాట్లాడుతూ రైతులు అధిక మోతాదులో ఎరువులు వాడకం ద్వారా భూమి లోని సారం దెబ్బతింటుందన్నారు.రైతులు కచ్చితంగా తమ పొలాల్లోని మట్టి నమూనాలు సేకరించి చొప్ప దండి సహకార సంఘంలో అందజేస్తే మట్టి పరీక్షలు కంపెనీ వారి ద్వారా నిర్వహించి వాటి రిజల్ట్ అందజేస్తామని తెలిపారు. తద్వారా భూమిలో ఏవైతే లోపాలు ఉన్నాయో వాటికి తగ్గ ఎరువులు వాడి అధిక లాభాలు పొందాలని సూచించారు. అనవసరంగా ఎరువులు వాడి వాతావరణ కాలుష్యంతో పాటు ఎక్కువ పెట్టుబడి తక్కువ లాభాలు పొందుతున్నారని అన్నారు. రైతులు తాము వేసే పంట పెట్టుబడి ఇతర ఖర్చులు రాసుకొని పంట చేతికి వచ్చాక అమ్మి వాటి డబ్బులు లెక్క చూసుకొని ఎంత లాభం వచ్చిందో కచ్చితంగా లెక్కలు చూసుకోవాలని తెలిపారు. దీని ద్వారా మనం ఎక్కడ ఎక్కువగా ఖర్చు చేశామో తెలుస్తుందన్నారు.పశు వైద్యాధికారి శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఇలాంటి క్యాంపులను సద్వినియోగం చేసుకొని ఏడాదికి రెండుసార్లు పశువులకు అవసరమగు టీకాలు వేయిం చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రిబ్కో జిల్లా మేనేజర్ ప్రేమ్ తేజ్ నాయుడు, సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి డైరెక్టర్ లంబు రాజిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల మహాసభను జయప్రదం చేయండి

### - రేపు మాల్యాలలో 2వ జిల్లా మహాసభలు

**సూర్య జగిత్యాల టౌన్**

ఈనెల 26 న జగిత్యాల జిల్లా మల్యాలలో జరగబోయే జగిత్యాల జిల్లా బీడీ కార్మికుల ఏఐటీయూసీ అనుబంధ సంఘం మహాసభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు శ్రీగాధ దేవదాసు మునుగురి హనుమంతు, వెన్న మహేష్, కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు పది లక్షల మంది బీడీ కార్మికులున్నారని, ఇందులో జగిత్యాల జిల్లాలో దాదాపు లక్ష మంది బీడీ కార్మికులు ఉంటారని పేర్కొన్నారు. చాలీచాలని వేతనాలతో తమ జీవితాలను నెట్టుకొస్తున్న బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ మహాసభ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ మహాసభలో బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని వారు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభ దృష్టికి తీసుకరావడంతో పాటు చర్చలో పాల్గొని కార్మిక వర్గ ప్రజా సంఘం నిర్మాణానికి పునాదులు వేయాలని సూచించారు.బీడీ కార్మికులు, వారి కుటుంబల భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా ఉండాలని కోరుకుంటున్నామని చెబుతూ కార్మికులు రోలర్స్, ప్యాకర్స్, క్లర్క్ శేఖర్ బట్టివాలా తదితర కార్మికులందరూ పాల్గొని నూతన శకానికి నాంది పలకాలని కోరారు.

## వృద్ధుల పట్ల కరుణ చూపాలి

**సూర్య హుజురాబాద్**



సమాజంలో తమ అనుభవంతో యువతకు మార్గదర్శకంగా ఉండే వృద్ధుల పట్ల ప్రేమానురాగాలతో ఉండాలని, వారి పట్ల కరుణ చూపాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో జన వికాస ఆధ్వర్యంలో వృద్ధుల, వికలాంగుల ఆదరణ దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వృద్ధులకు, వికలాంగులకు బట్టలు, నిత్యవసర సరుకులు, ఇతర వస్తువులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధుల, దివ్యాంగుల పట్ల ఎవరూ నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సామాజిక సేవా సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు, సంస్థ మేనేజర్ ఖాజాబీ, నాయకులు చింత శ్రీనివాస్, విడపు రాజు, బత్తుల సమ్మయ్య, భీమగోని సురేష్, పోతుల సంజీవ్, రావుల రాజలింగారెడ్డి, కత్తెరమల్ల సదానందం, కళ్యాణి, కృపారాణి తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను వినియోగంలోకి తీసుకురండి

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తడి పొడి చెత్తను వేరు చసి దానినీ అవసరాలకు వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.గురువారం జగిత్యాల రూంల్ పోరండ్ల గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం, కంపోస్ట్ డంపింగ్ యార్డులను ఆర్డీఓ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించి, పండ్లు, పూల మొక్కలను పెంచాలని సూచించారు. వైకుంఠ ధామం పరిశీలించి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, నీటి సదుపాయం కల్పించాలని, టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి శానిటేషన్ చేయించాలని గ్రామ సెక్రటరిని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ లో ట్రాక్టర్ ద్వారా తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా ప్రతి ఇంటి నుండి సేకరించడం జరుగుతున్నదని తెలిపారు. పొడి చెత్తను సెగ్రిగేషన్ షెడ్డు ద్వారా క్రాప్ డీలర్లకు అమ్మాలని సూచించారు. పొడి చెత్త అనేది ప్లాస్టిక్, గాజు ఇతర భూమిలో కలవని చెత్త అని పేర్కొన్నారు. తడి చెత్త అనేది కూరగాయల వెస్ట్ అని దానితో కంపోస్టు గాని, వర్మీ కంపోస్టు గాని తయారు చేయించాలని తెలిపారు. డంపింగ్ యార్డును ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపించాలని అధికారులని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ శ్రీనివాస్, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బలోపేతానికి కృషి

### - ఎంపిడివో రమాదేవి

**సూర్య జగిత్యాల**



మహిళాశక్తి ద్వారా మహిళలు వారి కుటుంబాలకు ఆసరాగా నిలబడి ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకొని ముందుకు వెళ్లాలని జగిత్యాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమాదేవి అన్నారు. గురువారం జగిత్యాల మండల కేంద్రంలో రూరల్,అర్బన్ మండలాల మండల మహిళ సమాఖ్య సమావేశంకి హాజరవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు మండలాల్లో మహిళా శక్తి కార్యక్రమాలను మహిళలు చక్కగా అమలు చేస్తున్నారని,ఇదే స్ఫూర్తితో మండల టార్గెట్ ని పూర్తి చేయాలన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఏదేని గ్రామంలో ఒక గోదాం లాంటిది ఉంటే ఆ గ్రామంలో గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ని నెలకొల్పడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా కొందరికి ఉపాధి లభించే అవకాశం ఉంటుందని అన్నారు.అలాగే ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు వెంటనే ఏర్పాటు చేయాలని, షెడ్ లేదా రూమ్, ప్యాడి క్లినర్,ట్యాబు, తేమ యంత్రాలు, కరెంటు సప్లయ్, త్రాగునీరు ఇతర ఏర్పాట్లను పూర్తి చేయాలని,కొనుగోళ్ళు సాఫీగా జరిగేలా సిబ్బంది, వివో సభ్యులు చూడాలని అన్నారు.ఈ సందర్భంగా మార్కెటింగ్ కొనుగోలు కేంద్రాల అధ్యక్షురాళ్లకు ఐరిస్ యంత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఏపియం వి.గంగాధర్, సి.సి.లు గంగారాం, రవీందర్, సాగర్, శ్రీనివాస్, మరియా, రూరల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు.సత్తవ్వ, అర్బన్ మండల సమాఖ్య అధ్యక్షురాలు దేశవేని గంగా భవాని, సభ్యులు,ఆయా గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.